



# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 7 ఆగస్టు 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 247
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, శ్రావణ మాసం శుద్ధ తదియ రా.7.52, పుబ్బ సా.7.36, వర్జ్యం ఉ.6.02 వరకు తిరిగి రా.3.33 నుంచి 5.19 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.40 నుంచి 12.30 వరకు

## బంగ్లా సరిహద్దుల్లో
# హై అలర్ట్




- బంగ్లాదేశ్ పరిణామాలపై కేంద్ర మంత్రుల అత్యవసర భేటీ
- బంగ్లా జనాభాలో కోటి మంది హిందువులు
- ఉగ్రవాదులకు మద్దతు లభించే అవకాశంపై సమీక్ష

బంగ్లాదేశ్ పరిణామాలు భారత్‌కి ఆందోళనకరంగా మారాయి. భారత్ అనుకూల నేత షేక్ హసీనాను దేశం వదిలిపారిపోయేలా అక్కడ హింస చెలరేగింది. ప్రస్తుతం ఆమె భారత్ రక్షణలో ఉన్నారు. త్వరలోనే యూకేలో ఆశ్రయం పొందేందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది.

వివరాలు-6లో


## మౌలిక సదుపాయాలు-పెట్టుబడులపై
# చంద్రబాబు సమీక్ష

- పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, విమానాశ్రయాలు, డ్రోన్, టవర్, కంటెంట్, గ్యాస్ కార్పోరేషన్లపై సమీక్ష
- రాష్ట్రంలో మరిన్ని విమానాశ్రయాలు, ఎయిర్ స్ట్రిప్‌లు కుప్పం, దగదర్తి, నాగార్జున సాగర్, మూలపేటలలో నిర్మాణం
- 2014 -19లో ప్రతిపాదిత ఎయిర్ పోర్టులను పూర్తి చెయ్యాలని నిర్ణయం
- ప్రతిష్టాత్మక ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ ప్రాజెక్టును నిర్వీర్యం చేశారన్న సిఎం
- సీఎం నారా చంద్రబాబు నాయుడు


2 లో

*2014 -19 మధ్య కాలంలో నాటి తెలుగుదేశం ప్రభుత్వం అనేక ప్రతిష్టాత్మక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రారంభిస్తే....వాటన్నింటినీ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం కక్ష పూరితంగా రద్దు చేసిన, నిలిపివేసి అన్ని ప్రాజెక్టులను మళ్లీ పట్టాలెక్కించాలని సీఎం అధికారులను ఆదేశించారు.*

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- కుప్పకూలిన స్టాక్ మార్కెట్ సూచీలు
- నేటి ఉదయం భారీ లాభాలతో ట్రేడింగ్ ప్రారంభం
- ఆచితూచి వ్యవహరించిన మదుపరులు
- సాయంత్రానికి నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

## బంగ్లాలో కొనసాగుతున్న విధ్వంసం


6 లో

- 440 దాటిన మృతుల సంఖ్య
- ఒకే హోటల్లో 24 మంది సజీవదహనం
- అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న ఆర్మీ


6 లో

## ఎల్‌కే అద్వానీకి అస్వస్థత

- ఢిల్లీ అపోలో ఆస్పత్రిలో చేరిక
- నిలకడగా ఉన్న ఆరోగ్య పరిస్థితి
- న్యూరాలజీ విభాగంలో చేరిన అద్వానీ
- 2014 నుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్న అద్వానీ

## బ్రిటన్ ఆశ్రయం కోరిన షేక్ హసీనా

- యూకే అనుమతిచ్చే వరకు భారత్‌లోనే హసీనా
- ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోని బ్రిటన్
- ఢిల్లీలో ఉండేందుకు భారత్ తాత్కాలిక అనుమతి
- ఐరాసతో దర్యాప్తు జరిపించాలంటున్న యూకే


6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రాష్ట్రపతికి ఫిజీ అత్యున్నత
# పౌర పురస్కారం


6 లో

- ఫిజీ దేశంలో పర్యటిస్తున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- పురస్కారాన్ని ప్రదానం చేసిన ఫిజీ అధ్యక్షుడు రతు విలియం
- ఫిజీ పార్లమెంటును ఉద్దేశించి ముర్ము ప్రసంగం
- పదేళ్ల క్రితం ఫిజీ పార్లమెంటులో మోడీ ప్రసంగాన్ని గుర్తు చేసిన ముర్ము

## బాలికపై లైంగిక దాడి
# అమానుషం

- దోషిని కఠినాతి కఠినంగా శిక్షిస్తాం
- ఇటువంటి దాడులను సమాజంలో ప్రతిఒక్కరు ఖండించాలి
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కె. పార్థ సారథి

*అభంశుభం తెలియని చిన్నారిపై లైంఘిక దాడికి పాల్పడటం అమానవీయం, అమానుషమని సభ్యసమాజం తలదించుకునే సంఘటనకు పాల్పడిన దోషిని ఖఠినాతి కఠినంగా శిక్షిస్తామని చిన్నారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఇటువంటి దాడులను ప్రతిఒక్కరు ఖండించాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృాహ నిర్మాణ శాఖ మాత్యులు కొలుసు పార్థ సారధి తెలిపారు.*


3 లో

## రాజ్‌భవన్‌లో మొక్కలు నాటిన
# గవర్నర్ అబ్దుల్ నజీర్


2 లో

రాజ్ భవన్ క్యాంపస్ ప్రాంగణంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ జాక్‌ఫ్రూట్ మొక్కను నాటారు. రాష్ట్ర ప్రథమ మహిళ శ్రీమతి సమీరా నజీర్ సంపంగి (మాగ్నోలియా చంపాకా) మొక్కను నాటారు.
రాష్ట్ర విశ్వవిద్యాలయాల కులపతిగా ఉన్న గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్, అన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఉప కులపతులకు మొక్కలు నాటడం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు అమలు చేయడానికి అవసరమైన తగు సూచనలను జారీ చేయాల్సిందిగా ఉన్నత విద్యా శాఖను ఆదేశించారు.

## అంతా ఇంతే!




ఆయనకు సైనిక బెటాలియన్ ఇవ్వమని కేంద్రానికి లేఖ రాద్దామా సార్


## 22 క్రస్ట్ గేట్ల ద్వారా సాగర్
# నీటి విడుదల

- 298.0121 టీఎంసిల నీరు నిలువ
- జలాశయం నీటిమట్టం 590 అడుగులకు గాను 585.20 అడుగుట నీటిమట్టం నిలువ
- ప్రాజెక్ట్ నుండి రైట్ కెనాల్ ద్వారా 8067 క్యూసెక్కుల నీటిని, లెఫ్ట్ కెనాల్ ద్వారా 8108 క్యూసెక్కుల నీటిని విడుదల


6 లో

నాగార్జునసాగర్ ఎగువ భాగాన భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రాజెక్టులన్నీ నిండి అన్ని ప్రాజెక్టుల క్ర స్ట్ గేట్లను లేపి దిగువకు నీటిని విడుదల చేస్తుండడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద భారీ జలకళ కొనసాగుతుంది. దీంతో మంగళవారం నాడు నాగార్జునసాగర్ వద్ద ప్రాజెక్ట్ అధికారులు 22 క్రస్ట్ గేట్లను పది అడుగుల మేరకు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

## 30న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్


2 లో

- నోటిఫికేషన్ విడుదల చేసిన కలెక్టర్
- నెల 13 వరకు నామినేషన్ల స్వీకరణ
- 14 నుంచి 16 వరకు నామినేషన్ల ఉపసంహరణ
- సెప్టెంబరు 3న ఓట్ల లెక్కింపు
- ఇప్పటికే బొత్సను అభ్యర్థిగా ప్రకటించిన వైసీపీ
- త్వరలోనే కూటమి అభ్యర్థిని ప్రకటించనున్న సీఎం చంద్రబాబు

# వైఎస్ జగన్‌కు భయమెందుకు?

- జగన్‌కు అభద్రతాభావం ఎందుకు?
- మంత్రి నారా లోకేశ్


2 లో

*మాజీ సీఎం జగన్‌కు జడ్ ప్లస్ భద్రత ఉన్నా.. ఇంకా అభద్రతాభావం ఎందుకు? అని మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు. జగన్‌కు ప్రస్తుతం 58 మందితో భద్రత ఉందని లోకేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. జగన్ భద్రతలో రెండు ఎస్కార్ట్ బృాఎందాలు.. 10 మంది సాయుధ గార్డులతో భద్రత.. కాన్వాయ్‌లో రెండు అత్యాధునిక ల్యాండ్ క్రూజర్ బుల్లెట్ ప్రూఫ్ కార్లు ఉన్నాయని వివరించారు. ఇవి సరిపోక.. ఇంకా 986 మంది భద్రత ఎందుకు అడుతున్నారని లోకేశ్ ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం తనకు ఉన్న జడ్ ప్లస్ కేటగిరీ భద్రతను కుదించడాన్ని సవాలు చేస్తూ మాజీ సీఎం జగన్ హైకోర్టులో సోమవారం వ్యాజ్యం దాఖలు చేసిన నేపథ్యంలో లోకేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.*




# చెట్లు ఎక్కువగా పెంచాలి : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 06, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ఎక్కువగా చెట్లు పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. మంగళవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామం బుస్సాపూర్ రోడ్డులో గల 5వ బెటాలియన్ క్యాంపులో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమము ప్రత్యేక అధికారి, ఎస్. క్రిష్ణ ఆదిత్య, లేబర్ డైరెక్టర్, ఉపాధి శిక్షణ, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, ఓఎస్డి మహేష్ బాబా సాహెబ్ గీతే, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, బెటాలియన్ కమాండెంట్ టి. అలెక్స్ లతో కలసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు . ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చెట్లను పెంచకపోవడం, ఉన్న చెట్లను నరికి వేయడం వంటి కారణాలవల్ల వాతావరణ సమతుల్యాన్ని కాపాడడంలో విఫలమవుతున్నామని, అందువల్ల పచ్చదనాన్ని కాపాడాల్సిన అవసరం అందరిపై ఉందని ఇందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని, మొక్కల పెంపకంలో భాగంగా పండ్ల మొక్కలతో పాటు, పూల మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని 5 రోజులు మాత్రమే కాకుండా నిరంతరప్రక్రియగా అలవాటు చేసుకోవాలనీ అన్నారు.

## మౌలిక సదుపాయాలు-పెట్టుబడులపై
# ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

● పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, విమానాశ్రయాలు, డ్రోన్, టవర్, కంటెంట్, గ్యాస్ కార్పోరేషన్లపై సమీక్ష ● రాష్ట్రంలో మరిన్ని విమానాశ్రయాలు, ఎయిర్ స్ట్రిప్‌లు కుప్పం, దగదర్తి, నాగార్జున సాగర్, మూలపేటలలో నిర్మాణం ● 2014 -19లో ప్రతిపాదిత ఎయిర్ పోర్టులను పూర్తి చెయ్యాలని నిర్ణయం ● ప్రతిష్టాత్మక ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ ప్రాజెక్టును నిర్వీర్యం చేశారన్న సిఎం ● వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన, రద్దు చేసిన అన్ని ప్రాజెక్టులు మళ్లీ పట్టాలెక్కాలి ● సీఎం నారా చంద్రబాబు నాయుడు



అమరావతి :- 2014 -19 మధ్య కాలంలో నాటి తెలుగుదేశం ప్రభుత్వం అనేక ప్రతిష్టాత్మక మౌళిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రారంభిస్తే....వాటన్నింటినీ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం కక్ష పూరితంగా రద్దు చేసిన, నిలిపివేసి అన్ని ప్రాజెక్టులను మళ్లీ పట్టాలెక్కించాలని సీఎం అధికారులను ఆదేశించారు. మౌళిక సదుపాయాలు-పెట్టుబడుల శాఖపై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. మౌళిక సదుపాయాల ప్రాజెక్టులను నిలిపివేసి సంపద సృష్టి కేంద్రాలను వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని...మళ్లీ ఆ ప్రాజెక్టులు గాడిన పెట్టి...త్వరితగతిన పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు, ఏపి మారిటైం ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్, వివిధ ప్రాజెక్టుల్లో స్పెషల్ పర్పస్ వెహికిల్స్, ఎపి ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని సిఎం అన్నారు. వివాదాలకు తావు లేకుండా అన్ని పోర్టులు, ఫిషింగ్ హార్బర్ లు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఏపీ మారిటైం మాస్టర్ ప్లాన్ తో పాటు మారిటైం పాలసీ తీసుకువస్తామన్నారు. నాడు సుదీర్ఘ కసరత్తు చేసి తలపెట్టిన ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో నాడు ప్రతిపాదించిన నెల్లూరు జిల్లా దగదర్తి, చిత్తూరు జిల్లా కుప్పం, పల్నాడు జిల్లా నాగార్జున సాగర్ లలో ఎయిర్ పోర్టులు, ఎయిర్ స్ట్రిప్ ల నిర్మాణంతో పాటు శ్రీకాకుళం జిల్లా మూలపేట ఎయిర్ పోర్టు నిర్మాణం చేపట్టాలని అన్నారు. గతంలో ఈ ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేయడంతో పాటు భూసేకరణ కూడా పూర్తి అయ్యిందని...అయితే గత ప్రభుత్వం వీటిని నిలిపివేసిందని సీఎం అన్నారు. మళ్లీ ఈ ఎయిర్ పోర్టుల నిర్మాణం కార్యరూపం దాల్చాలని ఆదేశాంచారు. రాష్ట్రంలో మొత్తం 12 నుంచి 14 చోట్ల ఎయిర్ పోర్టులు, ఎయిర్ స్ట్రిప్ లు అందుబాటులోకి తేవాలన్నది ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. అనంతపురం జిల్లా తాడిపత్రి, కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో కూడా ఎయిర్ పోర్టులు/ఎయిర్ స్ట్రిప్ లు నిర్మించే అంశంపై పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కర్నూలు ఎయిర్ పోర్టులో ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ వంటి సంస్థలను తీసుకురావాలన్నారు. ఎయిర్ పోర్టుల ద్వారా సరుకు రవాణా చేసేలా ప్రాజెక్టులు రూపకల్పన చేయాలని సీఎం అన్నారు. ఎయిర్ పోర్టులు, పోర్టులు, నేషనల్ హైవేలు అనుసంధానం చేయడం ద్వారా ఉద్యోగ కల్పనతో పాటు వేగవంతమైన అభివృద్ధి సాధించవచ్చని సిఎం అన్నారు.

ఎపి ఏవియేషన్ కార్పొరేషన్ ను జిఏడి పరిధిలోకి, ఎపి డిజిటల్ కార్పొరేషన్ ను ఐ అండ్ పిఆర్ పరిధిలోకి తీసుకురావాలి అని సిఎం అన్నారు. ఎపి టవర్స్ కార్పొరేషన్ ను ఎపి స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ లో విలీనం చేయాలన్నారు. ఒక మంచి లక్ష్యంతో నాడు ఎపి ఫైబర్ నెట్ ప్రాజెక్టును తీసుకొస్తే దానిపైనా విషం చిమ్మి బంగారం లాంటి ప్రాజెక్టును నాశనం చేశారని సిఎం అన్నారు. కరెంట్ స్థంభాల ద్వారా ఫైబర్ నెట్ ఏర్పాటు చేసి కేవలం 10 శాతం ఖర్చుతో ప్రాజెక్టును పూర్తి చేశామన్నారు. 24 వేల కిలోమీటర్ల మేర ఫైబర్ నెట్ నిర్మాణం చేసి 9 లక్షల కనెక్షన్ లు ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వ రివర్స్, అసమర్థ పాలన వల్ల 9 లక్షల ఫైబర్ నెట్ కనెక్షన్ లు 5 లక్షలకు పడిపోయాయని...వాటిలో కూడా నాణ్యమైన సేవలు అందించలేదని సిఎం అన్నారు. నాడు నెలకు రూ.149 లకే సెట్ టాప్ బాక్సుల ద్వారా ఇంటర్ నెట్, కేబుల్ టీవీ ప్రసారాలు అందిస్తే....వైసీపీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును రూ.1258 కోట్ల అప్పుల్లోకి నెట్టేసిందని అన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన కంటెంట్ కార్పొరేషన్, డ్రోన్ కార్పొరేషన్, ఎపి టవర్స్ కార్పొరేషన్, గ్యాస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లను కూడా మళ్లీ గాడిలో పెట్టి సేవలు పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నాడు జిల్లాల్లో నిర్మాణం తలపెట్టిన ఆర్టిజి సెంటర్లు పూర్తిచేయాలని సూచించారు. సీసీ కెమెరా నెట్ వర్క్ ను వీటికి అనుసంధానం చేయాలని సిఎం అన్నారు.

## నేడు ఘనంగా జాతీయ
# చేనేత దినోత్సవ వేడుకలు



జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత తెలిపారు. చీరాలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు హాజరుకానున్నారన్నారు. రాష్ట్ర రాజధాని విజయవాడలో నిర్వహించే చేనేత దినోత్సవ వేడుకలను చేనేత నడకతో ప్రారంభించనున్నామన్నారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు మేరీస్ స్టెల్లా కళాశాల ప్రధాన ద్వారం నుండి ప్రారంభమయ్యే నడక జాతీయ రహదారి స్వరీసు రోడ్డు, నిర్మలా కాన్వెంట్ రోడ్డు, పంట కాలువ రోడ్డు మీదుగా మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంకు చేరుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను ఆహ్వానించామని, చేనేత జౌళి, వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి సవిత, చేనేత జౌళి శాఖ కమీషనర్ రేఖారాణి, ఎస్ఆర్ఆర్ సివిఆర్ కళాశాల విద్యార్థులు, చేనేత జౌళి శాఖ సిబ్బంది పాల్గొననున్నారని సునీత వివరించారు. చేనేత ప్రేమికులు నేత వస్త్రాలతో ఈ నడకలో పాల్గొని నేత కార్మికులకు తమ సంఘీభావం ప్రకటించాలన్నారు. మరోవైపు ఇండోర్ స్టేడియంలో మధ్యాహ్నం 12 గంటలకు జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమంలో పాల్గొనవలసి ఉన్నందున ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం నేతృత్వం వహిస్తుందన్నారు.

## జగన్‌కు 980 మందితో భద్రత అవసరమా?



అమరావతి: మాజీ సీఎం జగన్‌కు సరిపడా భద్రత కల్పిస్తున్నామని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. ఒక మాజీ సీఎంకు 980మందితో భద్రత అవసరమా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా, భద్రతపై రాజకీయ లబ్ధికోసమే జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారన్నారు. తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తనకు వచ్చిన వినతుల్లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూదోపిడీ, దాడులు, అక్రమాలపైనే పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు. జగన్ బాధితులు.. పులివెందుల నుంచి ప్రజా దర్బార్‌కు వస్తున్నారని ఈ సందర్భంగా అనిత వెల్లడించారు.తనకు భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించడంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు అనిత స్పందించారు. 980 మంది అంటే ఒక చిన్న గ్రామంలో ఓటర్ల సంఖ్యంత. ఒక గ్రామ పంచాయతీ అంత సెక్యూరిటీ ఆయన అడుగుతున్నారు. మాజీ సీఎంగా ఆయనకు ఇవ్వాల్సిన భద్రతను ప్రభుత్వం కొనసాగిస్తోంది. సీఎంగా ఉన్నప్పుడు ఉన్నంత భద్రత ఇవ్వాలని అడుగుతున్నారు. అంత భద్రత ఎలా ఇస్తాం? భద్రత గురించి కోర్టులో పిటిషన్ వేసుకోండి.. కానీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం తప్పు. కోడికత్తి దాడి జరిగిందని ఐదేళ్ల తర్వాత జగన్‌కు గుర్తొచ్చిందా? సీఎంగా ఉన్నప్పుడు ఆ కేసును ఎందుకు పరిష్కరించుకోలేకపోయారు? ఎన్నిసార్లు కోర్టు విచారణకు పిలిచినా.. ఏదో వంకతో హాజరు కాలేదు.. దీన్నిబట్టే ఆయనదంతా డ్రామా అని అర్థమవుతోంది. ప్రతిపక్ష హోదా కావాలంటే పది శాతం అసెంబ్లీలో సీట్లు ఉండాలనే విషయం జగన్‌కి తెలియదా? అని నిలదీశారు.

# జగన్‌కు భయమెందుకు ?

● జగన్‌కు అభద్రతాభావం ఎందుకు?
● మంత్రి నారా లోకేశ్

అమరావతి : మాజీ సీఎం జగన్‌కు జడ్ ప్లస్ భద్రత ఉన్నా.. ఇంకా అభద్రతాభావం ఎందుకు? అని మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు. జగన్‌కు ప్రస్తుతం 58 మందితో భద్రత ఉందని లోకేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. జగన్ భద్రతలో రెండు ఎస్కార్ట్ బృందాలు.. 10 మంది సాయుధ గార్డులతో భద్రత.. కాన్వాయ్‌లో రెండు అత్యాధునిక ల్యాండ్ క్రూజర్ బుల్లెట్ ప్రూఫ్ కార్లు ఉన్నాయని వివరించారు. ఇవి సరిపోక.. ఇంకా 986 మంది భద్రత ఎందుకు అడుతున్నారని లోకేశ్ ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం తనకు ఉన్న జడ్ ప్లస్ కేటగిరీ భద్రతను కుదించడాన్ని సవాలు చేస్తూ మాజీ సీఎం జగన్ హైకోర్టులో సోమవారం వ్యాజ్యం దాఖలు చేసిన నేపథ్యంలో లోకేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే చాలా ప్రాణ భయంతో ఉండేవారు. తాడేపల్లి ప్యాలస్ చుట్టూ ఎత్తన ఇనుప కంచెలు పెట్టించుకోవడం, బయటకు వస్తే పరదాలు కట్టించుకోవడం, పచ్చటి చెట్లు నరికించేయడం అందరూ చూశారు. చింత చచ్చినా పులుపు చావద్దన్నట్లు జగన్ అధికారం కోల్పోయినా ప్రాణభయం మాత్రం పోలేదు. అందుకే నేటికీ ప్రజల మద్యకు రావడానికి భయపడుతూ ప్యాలస్‌లోనే ప్రజలకు దర్శనం ఇస్తున్నారు. ప్యాలస్‌లో కూర్చొని ట్వీట్స్ వేస్తున్నారు. వైసీపికి శాపవిముక్తి ఎప్పుడంటే తాను ప్రాణ భయంతో భయపడుతున్నాని అందుకే ప్యాలస్‌లో నుంచి బయటకు రావడం లేదనే విషయం జగన్ స్వయంగా బయటపెట్టుకున్నారు. తనకు మళ్ళీ ముఖ్యమంత్రి స్థాయిలో జెడ్ ప్లస్ భద్రత పునరుద్ధరించాలని కోరుతూ జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, హత్యలు చూస్తుంటే టిడిపి రాజకీయ ప్రత్యర్థులను అంతమొందించడానికి పెద్ద కుట్ర జరుగుతోందని, ఇదే విషయం కేంద్రానికి తెలియజేసినా పట్టించుకోలేదని జగన్ పిటిషన్‌లో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రి కాకముందు జగన్‌కు ప్రాణభయం ఉండేది కాదు. పాదయాత్ర చేస్తూ ప్రజలకు విరివిగా ముద్దులు, ఆశీర్వాదాలు ఇచ్చేవారు. కానీ ముఖ్యమంత్రి అయిన తర్వాతే జగన్‌లో ప్రాణ భయం మొదలైంది. ముఖ్యమంత్రికి ప్రాణభయం! ఎవరి వల్ల అని ప్రశ్నించుకుంటే ప్రతిపక్షాల వలన కాదని అర్దమవుతుంది. మరెవరి వలన?అంటే వివేకా హత్యతో ఏర్పడిన కొత్త శత్రువుల వలనా? నక్సల్స్ వలనా? భూకబ్జాలు, మాఫీయాల వలనా? మరెవరివలన? అనే ప్రశ్నకు సమాధానం దొరకదు. కానీ ఇప్పుడు మాత్రం టిడిపి కూటమి ప్రభుత్వం, సిఎం చంద్రబాబు నాయుడు వలన అని చెవుతున్నారు.
తనను హత్య చేయించాలనే పెద్ద కుట్రతోనే రాష్ట్ర ప్రభుత్వం భద్రత తగ్గించేసిందని పిటిషన్‌లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ప్రాణభయంతోనే బయటకు రావడం లేదని హైకోర్టులో పిటిషన్ వేసి మరీ చెప్పుకున్నప్పుడు తాను బయటకు వస్తే టిడిపి, చంద్రబాబు నాయుడు భయంతో వణికిపోతున్నారని గొప్పలు చెప్పుకోవడం దేనికి? పార్టీ కార్యకర్తలకు భరోసాగా ఉంటానని హామీలు ఎందుకు ఇస్తున్నట్లు? నిజానికి జగన్ హయాంలోనే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌తో సహా టిడిపి నేతల ప్రాణాలకు ప్రమాదం పొంచి



ఉండేది. వారిపై రాళ్ళ దాడులు కూడా జరుగుతుండేవి. అయినా వారు భయపడకుండా ప్రజల మద్యనే తిరుగుతూ జగన్, వైసీపి నేతల దౌర్జన్యాలను భరిస్తూ, ఎదుర్కొంటూ పోరాడేవారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల వేళ...
# వైసీపీకి షాక్ ఇచ్చిన కార్పోరేటర్లు




విశాఖపట్నం, ఆగష్టు 6, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వెలువడిన రోజే వైసీపీకి విశాఖ కార్పోరేటర్లు షాక్ ఇచ్చారు. మెజార్టీ సభ్యులు మా దగ్గరే ఉన్నారంటూ వైసీపీ డాంభికాలు పలుకుతున్న వేళ ఆ పార్టీని వీడి జనసేనలో చేరారు. జనసేన విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయిదుగురు కార్పోరేటర్లుతో సహా మాజీ కార్పోరేటర్లు, సీనియర్ నేతలు సైతం అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ పార్టీ అధినేత జనసేనాని పవన్ కళ్యాన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నాకు ఎంతో ఇష్టమైన విశాఖతో చేరికలు మొదలయ్యాయని, అయితే నాకు వైసీపీ వ్యక్తిగతంగా శత్రువు కాదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో అందరం కలిసి కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. త్వరలో విశాఖలో పర్యావరణ ఆడిట్ ఉంటుందని, విశాఖ రియల్ ఎస్టేట్ సమస్యలపై అందరం కలిసికట్టుగా పోరాటం చేద్దామన్నారు. విశాఖ నగరం పట్ల పలు అంశాలను ప్రస్తావించారు. విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిష్కరించుటలో అందరం కలిసి పోరాడుదాం అని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. వైసీపీ విశాఖ నగరంలో తుడుచుపెట్టుకుపోయిందని, నిజాయితీగల నాలాంటి వారిని ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని ఈ సందర్భంగా వంశీ గుర్తు చేసుకున్నారు.
జనసేనలో చేరిన కార్పోరేటర్లు...!
జీవీఎంసీ 42వ వార్డ్ కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస్, 59వ కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ సురేష్, 43 వార్డ్ కార్పొరేటర్ పెద్ది శెట్టి ఉషశ్రీ, 47 కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి దంపతులు, 77 వార్డ్ కార్పొరేటర్ బట్టు సూర్య కుమారి, మాజీ కార్పొరేటర్ కోవగాపు సుశీల, ఎస్ కే ఎమ్ ఎల్ దేవస్థానం మాజీ ఛైర్మన్ జెర్రిపోతుల ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బోదులపాటి ఉమా మహేష్, సీనియర్ నాయకులు మహేశ్వర రెడ్డి, సత్యనారాయణ, డాక్టర్ పావని తదితరులు జనసేన పార్టీలో చేరారు..

# 30న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్

● నోటిఫికేషన్ విడుదల చేసిన కలెక్టర్ ● నెల 13 వరకు నామినేషన్ల స్వీకరణ ● 14 నుంచి 16 వరకు నామినేషన్ల ఉపసంహరణ ● సెప్టెంబరు 3న ఓట్ల లెక్కింపు ● ఇప్పటికే బొత్సను అభ్యర్థిగా ప్రకటించిన వైసీపీ ● త్వరలోనే కూటమి అభ్యర్థిని ప్రకటించనున్న సీఎం చంద్రబాబు

విశాఖపట్నం, ఆగష్టు 6, మేజర్‌న్యూస్ : విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 13 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఈ నెల 30న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. సెప్టెంబరు 3న కౌంటింగ్ చేపట్టనున్నారు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న చెన్నుబోయిన వంశీకృష్ణ వైసీపీని వీడి, ఇటీవల పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. ఆ వెంటనే ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసి విశాఖ దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే అప్పట్లోనే పార్టీ మారడంపై వంశీకృష్ణపై వైసీపీ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అనర్హత వేటు వేశారు. దీంతో ఖాళీ అయిన విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుంది. ఈ ఎన్నికకు మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. వైసీపీ అభ్యర్థిగా ఇప్పటికే మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పేరును ఆ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. కూటమి అభ్యర్థి ఎవరన్నది ఇంకా నిర్ణయం కాలేదు. కూటమి తరపున పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల జాబితాను కూటమి ప్రతినిధులు సిద్ధం చేశారు. గత రెండు రోజులుగా తీవ్రంగా కసరత్తు చేసిన అనంతరం మాజీ ఎమ్మెల్యేలు గండి బాబ్జీ, పీలా గోవింద సత్యన్నారాయణ, తదితరులతో పాటు మరో ముగ్గురి పేర్లతో కలిపి అయిదుగురిని ఎంపిక చేశారు. ఈ అయిదుగురి జాబితాను ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపించారు. అయితే సీఎం చంద్రబాబు ఈ విషయమై కూటమి నేతలతో చర్చించి త్వరలోనే ప్రకటన చేసే



అవకాశాలున్నాయని కూటమి నేతలు అంటున్నారు.

## ఏపీని కేంద్రమే ఆదుకోవాలి

డిల్లీ: ఆర్థిక కష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేయూత ఇచ్చి ఆదుకోవాలని తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయులు కోరారు. రాష్ట్ర ఆర్థిక దుస్థితిని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిందని.. ఈ ప్రతులను లోక్‌సభ, రాజ్యసభ సభ్యులందరికీ అందజేస్తామని చెప్పారు. మంగళవారం ఆయన లోక్‌సభలో మాట్లాడారు. ఏపీ ఆర్థిక కష్టాలతో కొట్టుమిట్టాడుతోందని.. ఆ కష్టాల నుంచి కేంద్రమే గట్టెక్కించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు, చేనేత కార్మికులను మరింతగా ఆదుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దేశంలో ఆక్వా ఎగుమతులు 70శాతం ఏపీ నుంచే జరుగుతున్నాయన్న ఆయన.. పీఎం మత్స్య సంపద యోజన కింద ఆక్వా రైతులను ప్రోత్సహించాలని కోరారు.ఆర్థిక బిల్లుపై చర్చ సందర్భంగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని లోక్‌సభ దృష్టికి తీసుకెళ్లారు. ఇతర సభ్యులు చెప్పినట్లు ఏపీకి ప్రత్యేక నిధులు ఏమీ ఇవ్వడం లేదు. పూర్వోదయ పథకానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.62వేల కోట్లు కేటాయించారు. కోస్తా ప్రాంతంలో పెద్ద రాష్ట్రం గనక ఏపీకి ఎక్కువ నిధులు వస్తాయి. ఏపీ ఖర్చులు రూ.1.64లక్షల కోట్లు.. రెవెన్యూ రూ.1.45లక్షల కోట్లు. ఈ ఏడాదిలో రూ.19వేల కోట్ల లోటు స్పష్టంగా ఉంది. రాష్ట్ర అప్పు 2019లో రూ.3.75లక్షల కోట్లు కాగా.. 2024కి రూ.9.74లక్షల కోట్లకు పెరిగింది. గత ఐదేళ్లలో వృద్ధిరేటు గణనీయంగా తగ్గిపోయింది. ఏపీలో వృద్ధిరేటు 13.5 నుంచి 10.5శాతానికి పడిపోయింది. వ్యవసాయ వృద్ధిరేటు 16నుంచి 10శాతానికి తగ్గిపోయింది. ఐదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకబడింది.. వృద్ధిరేటు దిగజారింది. రాష్ట్ర ద్రవ్యోల్బణం 4.5శాతం నుంచి 6శాతాన్ని మించింది.

## రాజ్‌భవన్‌లో మొక్కలు నాటిన గవర్నర్ అబ్దుల్ నజీర్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజ్ భవన్ క్యాంపస్ ప్రాంగణంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ జాక్‌ఫ్రూట్ మొక్కను నాటారు. రాష్ట్ర ప్రథమ మహిళ శ్రీమతి సమీరా నజీర్ సంపంగి (మాగ్నోలియా చంపాకా) మొక్కను నాటారు.
రాష్ట్ర విశ్వవిద్యాలయాల కులపతిగా ఉన్న గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్, అన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఉప కులపతులకు మొక్కలు నాటడం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు అమలు చేయడానికి అవసరమైన తగు సూచనలను జారీ చేయాల్సిందిగా ఉన్నత విద్యా శాఖను ఆదేశించారు. విశ్వవిద్యాలయాలలోనూ, ఇతర విద్యాసంస్థలలోనూ డ్రైనేజీ వ్యవస్థలు, మరుగుదొడ్లు, క్యాంపస్





ప్రాంగణాల్లో సమగ్ర పారిశుద్ధ్యం, పరిశుభ్రత కార్యక్రమాన్ని స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద అన్ని భవనాలు మరియు అనుబంధ సౌకర్యాలతో సహా, సంబంధిత రాష్ట్రాలలో విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లలో అందుబాటులో ఉన్న ప్రదేశాలలో మొక్కలు నాటడం, వాటికి తగిన నీరు పోయడం, ఎరువు, సరైన సంరక్షణ, జియోట్యాగింగ్ సహాయంతో వాటి ఎదుగుదలను పర్యవేక్షించాల్సిందిగా గవర్నర్ ఆదేశించారు. ఈ రోజు రాజ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి డా. ఎం. హరి జవహర్‌లాల్, రాజ్‌భవన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ సమగ్ర అభివృద్ధికి
# ప్రత్యేక చర్యలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ ఆగస్టు 6, వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని తన కార్యాలయంలో మంగళవారం వరంగల్ నగర అభివృద్ధిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి సమీక్ష నిర్వహించారు. సుధీర్ఘంగా నాలుగు గంటలపాటు జరిగిన సమావేశంలో స్మార్ట్ సిటీ, భద్రకాళి దేవస్థానం, మెగా టెక్స్ టైల్ పార్కు, వరంగల్ ఎయిర్ పోర్టు, నర్సంపేటలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ తదితర అంశాలపై చర్చించారు. అంశాలవారీగా అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ ను అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని, ప్రజలకు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ఎంపికలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకు అనుగుణంగానే పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో ఏ మాత్రం రాజీ పడకూడదని పేర్కొన్నారు. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్ట్ ల కోసం రైతు సంతృప్తి చెందేలా మానవీయ కోణంలో భూసేకరణను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎయిర్ పోర్ట్ భూసేకరణ కోసం ఎయిర్ పోర్ట్ అథారిటి, ఆర్‌బి అధికారులతో సమావేశం కావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద చేపట్టిన పనులను ఈ యేడాది డిసెంబర్ 31 వ తేదీ లోగా పూర్తి చేసేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని అధికారులకు సూచించారు.

నిన్న మొన్నటి వరకు కూడా దేశ రాజకీయ నాయకులు,సెలబ్రిటీలు ఏదైనా పెద్ద జబ్బు చేస్తే వైద్యం కోసం విదేశాలకు వెళ్లేవారు. కానీ ఇప్పుడు మన దేశం వైద్యరంగంలో ఎంతో పురోగతి సాధించడం తో పాటు, నిపుణులైన బెస్ట్ ఎలిజిబుల్ డాక్టర్లు అందుబాటులో ఉండటం, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఆదునాతనమైన వైద్య పరికరాలు, సదుపాయాలు, ఇంగ్లీష్ మాట్లాడే స్టాఫ్ మన దగ్గర ఎక్కువగా ఉండటం, పైగా వైద్యానికి తక్కువ ఖర్చు అవుతుండటం వంటి ఇత్యాది కారణాలతో ఇప్పుడు మన దేశానికి వైద్యులు సైతం వైద్యం చేయించునేందుకు క్యూ కడుతుండటం ఎంతైన యావత్ మన భారతదేశ ప్రజానీకానికే ఒక

## మెడికల్ టూరిజం లో అగ్రగామిగా భారత్!

గర్వకారణమైన విషయం. అలాగే విదేశాల నుంచి వచ్చే వారు ప్రదానంగా తుంటి మార్పిడి, ఎముక మజ్జ మార్పిడి, కంటి శాస్ర చికిత్సల కోసం ఏటా 200 మందికి పైగా విదేశీ రోగులు ముఖ్యంగా మొదటి ప్రాధాన్యత గా వున్న ' హెల్త్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా ' గా పిలువబడే చెన్నై కి వేంచేస్తుండటం, ఆ తర్వాత అత్యున్నత అర్హతలు కలిగిన వైద్య నిపుణులు, వైద్య పరిశోధన బృందాలకు బెంగుళూరు నిలయంగా మారడంతో పాటు అక్కడికి సైతం విదేశీయులు ఆహ్లాదకరమైన వైద్యం కోసం ప్రపంచంలోని ఎక్కడెక్కడ నుంచో ఈ నగరానికి విచ్చేస్తుండటాన్ని బట్టి ఈ రెండు నగరాలు ఎంతగా వైద్య రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయో మనం ఇట్టే ఊహించవచ్చు. ఇంకా హీల్ ఇండియా లో మన తెలుగు ప్రజల ప్రముఖ నగరం హైదరాబాదీ సైతం కీలక స్థానమే. ఎందుకంటే హైదరాబాద్ కు సులువైన రవాణా సౌకర్యం ఉండటం,అదీగాక అన్ని రకాల ఆదునాతనమైన వైద్య సదుపాయాలు ఉండటం, వైద్యం అందించడంలో చెయ్యితిరిగిన, అరితేరిన డాక్టర్లు ఉండటం, పైగా విదేశీ విద్యార్థులు, పలు భాషలు మాట్లాడే ఫెసిలిటేటర్స్ కూడా ఎక్కువగా ఈ నగరంలో ఉండటంతో విదేశీయులు వైద్యం కోసం ఈ నగరానికి సైతం రావడానికి మొగ్గు చూపుతున్నారు, ఇష్టపడుతున్నారు అనే మాట సత్య దూరం కాదు.ఇంకా చెప్పుకుంటూ పోతే కేరళ రాష్ట్రం విషయానికి వస్తే అలెప్పీ ' మెడికల్ టూరిజం హాట్ స్పాట్ ' గా గుర్తింపు పొందడం, ఆయుర్వేద చికిత్సల కోసం విదేశీ రోగులు ఈ నగరానికి రావడానికి అమితాశక్తిని చూపుతున్నారు పైగా ఇక్కడి చికిత్స పచ్చని ప్రకృతి మధ్య రిసార్టు వంటి కాటేజెస్ లో సాగుతుండటం వారిని ఎంతగానో ఆకట్టుకుంటున్నది. అలాగే తమిళనాడు లోని చెన్నై తర్వాత వైద్యానికి ప్రసిద్ధి చెందింది కోయంబత్తూర్, ఇక్కడ వైద్య ఖర్చులు కూడా తక్కువగా ఉండటం, పైగా ఈ నగరంలో అల్లోపతి తో పాటు సిద్ధ, ఆయుర్వేద, యునాని, హెూమియోపతి, ఈ ఎన్ టీ, వెల్ నెస్ వంటి చికిత్సల కోసం విదేశీ రోగులు ఇక్కడకు వస్తున్నారు అంటే ఈ నగరం సైతం వైద్య రంగంలో ఎంతటి ప్రత్యేకతను, గుర్తింపును చాటుకుంటున్నాదో మనమంతా ఒక అవగాహనకు రావొచ్చు. తర్వాత స్థానాల్లో ఉత్తర భారత్ లోని ఢిల్లీ, ముంబాయి వంటి నగరాలు వున్నాయి.ఏదిఏమైనా భారతదేశంలో మెడికల్ టూరిజం ఇలా దిన దిన వర్ధమానంగా ఒక వెలుగు వెలుగుతుండటంతో మన దేశంలోని యూనివర్సిటీ ల్లో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులు సైతం దీనివల్ల జీవనోపాది పొందుతున్నారు ఎలాగంటే వైద్యం కోసం ఈ దేశానికి వచ్చే విదేశీ యులకు వసతి, భోజన సౌకర్యాల నుంచి ఆసుపత్రుల చుట్టూ తిప్పటం, వైద్య పరీక్షలకు వెంట ఉండటం, ఆ విదేశీ పేషెంట్ లకు, డాక్టర్లకు మధ్య దుబాసీలుగా వ్యవహరించడం వంటి సేవలను అందిస్తూ దాని ద్వారా వచ్చే డబ్బు విదేశీ విద్యార్థుల ఖర్చులకు ఉపయోగపడటం తో అది వాళ్లకు ఓ గొప్ప ఉపాధి మార్గంగా మారడం అనేది నిజంగా ఒక ఆసక్తికరమైన పరిణామం.ఏమైనా ఈ మెడికల్ టూరిజం ఎంతో మందికి ఉపాధి నిస్తూ, సంపదను సృష్టిస్తూ, మన భారతదేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పడటమే కాకుండా వైద్యంలో ఉన్నత ప్రమాణాలు సాధించేలా చేస్తూ మన దేశ వైద్య సేవలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం అనేది నిజంగా ఒక గొప్ప విశేషం. పైగా ఈ అద్భుతమైన పరిణామం మన భారతదేశ కీర్తి,ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో మరింతగా ఉజ్వలంగా ఇనుమడింపజేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# పశ్చిమాసియాలో యుద్ధమేఘాలను నిలువరించాలి.

● పాలస్తీనాపై ఫాసిస్ట్ ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధోన్మాదం ● ఇజ్రాయిల్ కు రక్షణగా అమెరికా జెట్ విమానాలు, క్షిపణులు ● టెహరాన్ లో హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియే హత్య ● హిజ్బుల్లా నాయకుడుని సైతం డ్రోన్ల దాడితో హతమార్చిన ఇజ్రాయిల్ ● హనియే హత్యకు ప్రతీకారం తీర్చుకుంటాం' అన్న ఇరాన్ సుప్రీం

జె.జె.సి.పి.బాబూరావు
94933 19690.




అంతర్జాతీయ సమాజం ఆక్షేపిస్తున్నా కూడా ఫాసిస్ట్ ఇజ్రాయిల్ పాలస్తీనాపై సాగిస్తున్న యుద్ధోన్మాదం నేడు పతాక స్థాయికి చేరుకొని నరమేధానికి సజీవ సాక్షిభూతంగా నిలవడం విచారకరం. పాలస్తీనా లోని గాజాపై మొదలైన ఈ యుద్ధం నేడు ఏకంగా పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే దిశగా విస్తరించడం గమనార్హం. గాజాలో గత పది నెలలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధానికి 40 వేల మందికి పైగా చనిపోయి లక్ష మంది దాకా గాయాలపాలయ్యారు. మరెందరో నిరాశ్రయులు కావడం కడు విచారకరం. ఇటీవల హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియే ఇరాన్ రాజధాని టెహరాన్ లో హత్య గావించబడ్డారు. హనియే హత్యకు ముందు ఇజ్రాయిల్ దేశం లెబనాన్, ఖతార్ సిరియా, యెమెన్ తదితర దేశాలపై దాడులకు పాల్పడింది. దక్షిణ లెబనాన్పై జరిపిన డ్రోన్ల దాడిలో హిజ్బుల్లా నాయకుడుని సైతం ఇజ్రాయిల్ హతమార్చింది. అలాగే సిరియా, ఇరాక్లపైనా ఇజ్రాయిల్ కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఈ రకంగా ఇజ్రాయిల్ ఒకపక్క గాజాపై మారణకాండని కొనసాగిస్తూనే మరోపక్క హమాస్ మరియు దాని మిత్ర పక్షాలకు చెందిన వివిధ సంస్థల నాయకులను సైతం హతమారుస్తుండడం మూలంగా నేడు పశ్చిమాసియా అట్టుడికిపోతుండడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. 'ఇస్మాయిల్ హనియే హత్యకు తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటాం' అని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ హెచ్చరించిన తరుణంలో నేడు పశ్చిమాసియాలో క్రమంగా యుద్ధజ్వాలలు రగులుకుంటున్నాయి. నేడు యుద్ధ సవాళ్లు మరియు ప్రతి సవాళ్ళతో పశ్చిమాసియా మారుమోగిపోతుండడాన్ని అంతర్జాతీయ సమాజం నిశితంగా గమనిస్తూనే ఉంది. ఇరాన్ హెచ్చరికల తరుణంలో 'ఇజ్రాయిల్ కి రక్షణ కల్పిస్తాం' అని అమెరికాలోని శ్వేతసౌథం వెల్లడించడం గమనార్హం. యుద్ధోన్మాద కాంక్షతో రగిలిపోతూ నరమేధాన్ని సృష్టిస్తున్న ఇజ్రాయిల్కు రక్షణగా అమెరికా జెట్ విమానాలు, క్షిపణులు తదితర యుద్ధ సామగ్రిని మధ్య ధరా సముద్రం వైపుగా తరలిస్తుండడాన్ని గమనిస్తే త్వరలోనే పశ్చిమాసియా రక్తపుటేరులలో మునిగిపోనుండే విషమ పరిస్థితులను ఎంతమాత్రం కాదనలేము. అందువల్ల జరగబోయే ఈ యుద్ధోన్మాద వినాశకాన్ని నిలువరించే దిశగా అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ పై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం నేడు తప్పకుండా ఉంది. ఆ దిశగా అంతర్జాతీయ సమాజం చొరవ తీసుకొని యుద్ధ నివారణకు ఆంతిమంగా శాంతి స్థాపనకు దోహదపడాల్సిన తరుణం ఆసన్నమైనది

# చే'నేతన్న'కుచేయూతనివ్వాలె!

● అగ్గిపెట్టెలో పట్టే చీరను నేసిన నేతన్న ● 'చితి'కి పోతున్న చే'నేతన్న' ● సంస్కృతిక వార వారసత్వ వృత్తిలో చేనేత ● ప్రతి పండించడం నుండి దారం తయారు చేసే వరకు ● దారం తయారి నుండి వస్త్రాల తయారీ ● పాలకుల నిర్లక్ష్యంతో నేతన్నకు అన్యాయం ● ఈ చేనేత దినోత్సవం నుండైనా మార్పు జరిగినా? ● జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం

డాక్టర్ చిక్క దేవదాస్
చేనేత వర్గాల చైతన్య వేదిక అధ్యక్షుడు
9391399394




భారతదేశ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వ సంపదలో అంతర్భాగంగా చేనేత పరిశ్రమ విరాజిల్లుతుంది. జాతీయ జీవనోపాధి రంగమును చేనేత పరిశ్రమ ఒక నిర్దిష్టమైన స్థానాన్ని కలిగి భారతదేశ గ్రామీణ కుటీర పరిశ్రమలలో చేనేత రంగం వ్యవసాయ రంగముతో ముడిపడి ఉంది. పత్తి పండిరచడం నుండి వస్త్ర తయారీలో అనేక దశల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా అనేకమంది జీవనోపాధి పొందుతున్నారు. స్వాతంత్రం నాటికి చేనేత కుటుంబాల సంఖ్య కోటికి పైగా ఉండేది. 1970 నాటికి అది నాలుగు కోట్లకు పెరిగింది. ఆ తర్వాత క్రమేపి చేనేతకు, చేనేత కార్మికులకు కష్టకాలం మొదల్కెంది. యంత్రాలతో కూడిన మిల్లులు రంగంలోకి దిగి పాలిస్టర్, టెరికాట్ ఉత్పత్తులను ప్రారంభించడం ద్వారా క్రమేపి చేనేత వస్త్రాలకు ఆదరణ తగ్గింది. అధునాతన యంత్రాలు వాడటం వలన జౌళిరంగం చేనేత రంగంను దాటి ముందడుగు వేయడం వలన నేడు చేనేతపై ఆధారపడిన లక్షలాది కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. వృత్తిపై కొత్త తరం ఆసక్తి చూపించడం లేదు. దేశములో జరిగే దుస్తుల విక్రయాల్లో చేనేత వాటా 9 శాతమే మిగతా 91% మిల్లు యంత్రాలపై తయారైనవే. దేశ వస్త్ర ఉత్పత్తుల్లో తెలంగాణలో తయారయ్యే వస్త్రాలకు ప్రత్యేక స్థానం, ప్రాధాన్యం ఉంది. అగ్గిపెట్టెలో అమరే ఆరు గజాల చీరను ప్రపంచానికి అందించిన ఘనత తెలంగాణాది. కుట్టులేని అంగీలు, కటింగ్ లేని గాంధీ టోపీ స్వాతంత్ర పోరాటానికి అందించిన ఘనత తెలంగాణ నేతన్నది. మగ్గంపై అందంగా పురివిప్పి ఆడిన నెమళ్లు, ఏనుగులు, పిట్టలు, గొల్లభామలు, విరగగాసిన మామిడి పిందెలు, విరిసిన పూల తరంగాలు, మనిషిని నిలబెట్టి వారి చిత్రాన్ని వస్త్రంపై నేయగల సమర్థత తెలంగాణ నేతన్నది. పలు రకాల నాణ్యమైన ఉత్పత్తులు రాష్ట్ర నేతన్న నైపుణ్యానికి ప్రతిబింబం... దేశానికి తలమానికం. తెలంగాణ రాష్ట్రంలో చేనేతన్నల జీవితాలు అత్యంత దుర్భరంగా, దయనీయంగా మారిపోయాయి. లక్షలాది చేనేత కార్మికులకు జీవాధారమైన చేనేత రంగాన్ని గత ప్రభుత్వం, పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ప్రతిసారి ఎన్నికలప్పుడే చేనేతకు చేయూతనిస్తామని మాటలతో మోసంచేసి ఓట్లు, సీట్లు దండుకునేవారు. ఆ తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేసిన దాఖలు లేవు. బడ్జెట్లో చేనేత రంగానికి నిధులు కేటాయించకపోవడం చేత కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం వల్ల ఎందరో చేనేత కార్మికులు చేతినిండా పనిదొరకక వీధినబడి ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురిఅయ్యారు. గత పాలకుల అలసత్వం, అవినీతి వివక్షతో చేనేత రంగం సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నది. ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహకాలు అందకపోవడం వల్ల చేనేత కార్మికులకు చేతినిండా పనిదొరకక, నేసినబట్టకు గిట్టుబాటు ధర రాక ఆకలి చావులు, ఆత్మహత్యలతో చేనేత పరిశ్రమ క్షీణించింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చేనేత కార్మికుల వర్గం క్రియాశీలక పాత్ర పోషించింది. తెలంగాణ వస్తే తెలంగాణ సంస్కృతిలో భాగమైన చేనేత పరిశ్రమ రక్షింపబడుతుందని, ఉపాధి, కరువు, పస్తులు, వలసలు, ఆకలి చావులు, ఆత్మహత్యలు ఉండవని ఆశించి, ఆకాంక్షించి పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో చేనేత కార్మికులు పాల్గొన్నారు. మగ్గాలు, రాట్నాలు, రోడ్డు, రైలు పట్టాలపై పెట్టి తెలంగాణ రాష్ట్రం కావాలని గొంతెత్తి నినదించారు. సకలజనుల పోరాటాలతో 29వ రాష్ట్రంగా 2014 జూన్2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ఆరోజు చేనేతల గుండెల్లో ఆనందం, సంతోషం, కళ్ళల్లో వెలుగులు నిండాయి. కానీ ఎన్నో రోజులు నిలువలేదు. చేనేత కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉంది. రోజుకో ఊరిలో చావు డప్పు మ్రోగుతూనే ఉంది. తొమ్మిది సంవత్సరాల కాలంలో 400 మందికి పైగా చేనేత కార్మికుల ఆత్మహత్యలు, ఆకలి చావులు. దీనికి కారణం 9 ఏళ్ల పాలనలో చేనేత రక్షణ కోసం ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. చేనేత కార్మికులు చేసిన పనికి గిట్టుబాటు కూలీ లేకపోవడం సంక్షేమం విస్మరించడం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 9 సార్లు శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టినా చేనేత రంగానికి మొండి చేయి చూపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేనేత రంగానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ వాటిని అమలుపరచడములో నోటితో చెప్పి, నొసటితో వెక్కిరించినట్లుగా ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తెలంగాణ ఏర్పడక ముందు ఎన్నికల ముందు టి.ఆర్.ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో చేనేత కార్మికుల కోసం 'చేనేత భద్రత నిధి' ఏర్పాటు చేస్తామని, చేనేత జౌళిశాఖను వేరుచేసి విడివిడిగా నిధులు ఇస్తామని, పోచంపల్లి గద్వాల వంటి పేరొందిన నేత వస్త్రాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తామని, చేనేత కార్మికుల స్థితిగతులను అధ్యయనం చేయడానికి సర్వే చేపడుతుందని, వారిని కాపాడడానికి ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటుందని, తగు సలహాలు సూచనల కోసం నిపుణుల కమిటీ ఏర్పరిచి వారు అందించే నివేదిక ఆధారంగా చేనేత విధివిధానాలు రూపొందిస్తామని, తెలంగాణలో కో%-%ఆప్టెక్స్ తరహాలో ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేస్తామని, చెప్పిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదు. ఇవేగాక ప్రభుత్వం ఆరు పథకాలను అమలుచేస్తామని ప్రకటించింది. అంత్యోదయ, అన్న యువజన పథకం, పింఛన్ పథకం, ఆరోగ్య భీమా పథకం, మగ్గం ఆధునీకరణ పథకం, హౌస్ కం వర్క్ షెడ్ పథకాలు ప్రకటించిన ప్రభుత్వం చేసింది శూన్యం, ఇచ్చింది సున్నా ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదు. వరంగల్లో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తామని శంకుస్థాపన చేసిన గత ప్రభుత్వం శిలాఫలకాలకే పరిమితమైంది. తొమ్మిది ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో గాని, మండలంలో గాని, ఎక్కడ గాని ఒక్క టెస్కో షోరూమ్ ఏర్పాటు చేయలేదు. చేనేత సహకార సంఘాల్లో 2013 లో ఎన్నికైన పాలక వర్గమే ఇంకా కొనసాగుతూనే ఉండటం వలన ఎన్నికలు నిర్వహించకపోవడం వలన వాటి పరిధిలో చేనేత కార్మికులకు చేయూత కరువై అనేక సంఘాలు నష్టాల్లో కూరుకుపోయి, కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ సంఘాలు నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా గత ప్రభుత్వం కొత్త చేనేత, మరమగ్గాల కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ విధివిధాల్లో స్పష్టత లేకపోవడం వలన చేనేత కార్మికులను మరోసారి మోసం చేసింది. చేనేత కార్మికుడు చనిపోయిన తర్వాత ఇచ్చే చేనేత బీమా పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ చేనేత కార్మికుడు బతికుండగానే 'చేనేత బంధు' ప్రకటించి తక్షణమే పది లక్షల రూపాయలు అమలు చేస్తే ఆర్థికంగా నిలదొక్కుకొని ఆత్మ గౌరవంతో బతకగలరని పలుమార్లు విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం అమలు పరచలేదు. చేనేతలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మిషన్ ఏర్పాటు చేయాలి. ప్రతి చేనేత కార్మికుడికి ప్రభుత్వం పని కల్పించాలి. నెలకు పదిహేను వేల రూపాయల జీవన భృతి చెల్లించి ఉపాధి భరోసా ఇచ్చేందుకు గాను బతుకమ్మ చీరల వంటి పథకాలు చేనేత వృత్తి ఉన్న ప్రతి చోటుకు విస్తరించాలి. లిక్కర్కు పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేతకు ప్రత్యేక పాలసీ ఏర్పాటు చేయాలి. చేనేతకు బడ్జెట్లో వెయ్యి కోట్లు కేటాయించాలి. రైతులు మాదిరిగానే చేనేతన్నలకు కూడా సంవత్సరానికి 36 వేల పెట్టుబడి సహాయం అందించాలి. రాష్ట్రములో చేనేత మ్యూజియం ఏర్పాటు చేయాలి. చేనేత పరిశ్రమను ప్రోత్సహించి సమగ్ర అభివృద్ధి పరచాల్సిన రీతిలో అధికార పార్టీకి గానీ గత ప్రభుత్వము గానీ వివిధ రాజకీయ నాయకులకు గాని చిత్తశుద్ధి లేదు. ఫలితంగా చేనేత కార్మికులు బ్రతుకుతెరువు కోసం వలసలు పోవడం, తగిన కూలీ గిట్టక నేతన్నలు అప్పుల పాలై ఆకలి చావులు, ఆత్మహత్యలు చేసుకోవడం పరిపాటయ్యింది. గత ప్రభుత్వం ప్రారంభించిన చేనేత మిత్ర, థ్రిఫ్ట్ ఫండ్, చేనేత బీమాలను వయస్సుతో నిమిత్తం లేకుండా ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూనే కొత్త పథకాలను ప్రవేశపెట్టి చేనేతకు చేయూతనివ్వాలి. 'భారత్ జోడో యాత్ర'లో భాగంగా రాహుల్గాంధీ జడ్చర్ల బహిరంగ సభలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేనేత కార్మికులపై, ఉత్పత్తులపై పడే జీఎస్టి ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. ఆ మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని అమలుపరచాలి. తెలంగాణలోని చేనేత ఉత్పత్తి దాదాపు వెయ్యి కోట్లు ఉంటుంది. 5% జీఎస్టి ని భరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై 50 కోట్ల వరకు భారం మాత్రమే పడుతుంది. కేంద్ర ప్రభుత్వం 2015లో అధికారంలోకి వచ్చినాక 'ఆగస్టు 7'ను 'జాతీయ చేనేత దినోత్సవం'గా అధికారికంగా ప్రకటించి, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నా పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన ఆ రంగానికి సహాయం చేయకపోగా, చేనేతలకు సంబంధించిన అన్ని రకాలుగా 46% టాక్స్ విధించడం, ఆలిండియా హ్యాండ్లూమ్ బోర్డ్ రద్దు చేయడం, కేంద్ర పత్తి బోర్డు రద్దు చేయడం, సిల్క్ సబ్సిడీ పూర్తిగా ఎత్తివేయడం, సిల్క్ ధరలు విపరీతంగా పెంచడం, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు కావలసిన వస్త్రాలను చేనేతలపై తయారైన వస్త్రాలను కొనుగోలు చేయకపోవడం, 1985 చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయలేకపోవడం, మహాత్మా గాంధీ బునకర్ బీమా యోజన పథకాలు రద్దు చేయడం, ఐసిఐసిఐ నాబార్డ్ హెల్త్ స్కీములు రద్దు చేయడం, థ్రిఫ్ట్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంతో చేనేతను మరింత పాతాళానికి నెట్టివేసినారు. 30 లక్షల చేనేత మగ్గాలపై దాదాపు కోటిమంది చేనేత కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. వీరి అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో అరకొరనిధులు కేటాయిస్తూ వస్తుంది. చేనేతలకు సంబంధించిన పట్టు, నూలు, రంగులు, రసాయనాలు అన్ని రకాలపై జీఎస్టిని పూర్తిగా ఎత్తివేయాలి. చేనేత వస్త్రాలు, ఉత్పత్తులు, ముడి సరుకులపై పూర్తిగా జీరో జీఎస్టీ ప్రకటించాలి. జీఎస్టీ నుంచి చేనేత రంగానికి సంబంధించిన వస్త్రాలు, ఉత్పత్తులు, ముడి సరుకులపై మినహాయించి చేనేత కార్మికులకు ఆదుకోవాలని పదేపదే ఆందోళన చేస్తున్న పలు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి విజ్ఞప్తులు చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందాన స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఎన్నడూలేనివిధంగా మొట్టమొదటిసారిగా 2017 సం?లో 5శాతం జీఎస్టీని చేనేతపై విధించింది. 2022లో మరోసారి చేనేత జీఎస్టీని 5% నుంచి 12% పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం... 5% జీఎస్టీని చేనేతపై కేంద్ర విధించింది నాటినుంచి జీఎస్టి తొలగించాలని చేనేత కార్మికులు సంఘాలు డిమాండ్ చేస్తున్న చెవిటి వాని ముందు శంఖము ఊదినట్లుగా ఉంది. చేనేతపై జీఎస్టీ పెంచాలని నిర్ణయించడం కేంద్ర ప్రభుత్వం చేనేత రంగానికి మరణశాసనంగా మారింది. ప్రపంచ వస్త్ర నాగరికతలో భారతీయ కట్టు%-%బొట్టుకు ప్రత్యేక స్థానం ఉంది. చేతి మగ్గముతో పర్యావరణ సానుకూలంగా తయారు చేసే చేనేత వస్త్రానికి ప్రపంచం అబ్బురపడిరది. బ్రిటీష్ వలస సామ్రాజ్యవాద దురాహంకారాన్ని ఎదిరించినందుకు చేతివేళ్లను నరికించుకోగల త్యాగ నిరతి గల చేనేత కార్మికుల ఆత్మగౌరవాన్ని నలుదిశలా ప్రతిష్ఠించాలి. ఇంతటి ప్రతిభ కలిగిన చేనేత రంగాన్ని, చేనేత కళాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చి, అన్ని రకాలుగా ప్రోత్సహించి వారసత్వ చేనేతను జాతీయ సంపదగా కాపాడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది. పర్యావరణాన్ని కాపాడుతూ గ్రామీణ స్థాయిలో ఉపాధి కల్పిస్తూ ఆర్థిక రంగం మీద భారం పడకుండా మనగలిగే సామర్థ్యం కేవలం చేనేతనంగానికి ఉంది. చేనేత రంగం వృద్ధి చెందడం వల్ల ప్రభుత్వం చాలా తక్కువ పెట్టుబడితో ఎక్కువ వృద్ధిరేటు సాధించవచ్చు. తెలంగాణలో చేనేతరంగా అభివృద్ధికి సానుకూల రాజకీయ దృష్టి కావాలి. చేనేత రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెరగాలి. కనీసం 1000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులు జరగాలి. చేనేతకు అవసరమైన రుణాలు బ్యాంకుల ద్వారా పావలా వడ్డీకి అందించాలి. చేనేత రంగంపట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి ప్రభుత్వమైనా చేనేతను నిలబెట్టాలి, బలోపేతం చేయాలి. చేనేత రంగం శాశ్వతంగా కొనసాగడానికి వీలుగా సమగ్ర కార్యాచరణ అమలుపరచాలి. వృత్తి పరిరక్షణ కోసం చేనేతకు అవసరమైన చేయూతనివ్వాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునీకరణను మేళవించాలి. ఉత్పత్తిని పెంచి, చౌకధరలతో వస్త్రాలను అందించడానికి వీలుగా డిజైన్లపై అవగాహనను కల్పించడంతోపాటు వాటికి అవసరమైన సాంకేతిక సాయం అందించాలి. దీనికి కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాల్సిన అవసరం ఉంది.

# జగన్‌కు 900 మంది సెక్యూరిటీ ఎందుకూ?

నీసొంతడబ్బుతో కావలసినంత మందినిపెట్టుకో.మనరాష్ట్రాన్ని గత ఐదుసంవత్సరాలుగా అన్నిరకాలుగా భ్రష్టుపట్టించిన మాజీముఖ్యమంత్రి జగన్ , తనకు 900 మంది సెక్యూరిటీ కావాలని హైకోర్టు లో పిటిషన్ వెయ్యటాన్నిచూసి ప్రజలు నవ్వుకుంటున్నారు .మనదేశంలో 900 మంది సెక్యూరిటీ దేశప్రధానికిలేదు. రాష్ట్రపతికిలేదు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేదు .ఈయనగారు ఎందుకు కోరుకుంటున్నాడు ?ఇలాకోరుకోవటం చాలా హాస్యాస్పదంగా ఉంది .అసలు ఇంతమందికి జీతం ఎంత అవుతుంది ? ఒక్కొక్కరికి 50 వేలు జీతం అనుకున్నా నెలకు నాలుగున్నర కోట్ల ఖర్చు ఉంటుంది.వారి అలవెన్సులు ఇంకో కొన్ని కోట్లరూపాయలు ఉంటుంది. అసలేరాష్ట్రాన్ని కోలుకోలేనివిధంగా అప్పులపాలుచేశాడు. ఇలా అడగటాన్ని సలహాఇచ్చింది సజ్జలేనా ? నీమీద ప్రజలకు ఎంతో ప్రేమయున్నదని అంటున్నావుకదా !ఇంక అదనంగా రక్షణ ఎందుకు ? ప్రజలు రక్షణంగా ఉంటారు .నీవు నీఇష్టం వచినట్లు కోరుకోటానికి యింకా ముఖ్యమంత్రినే అనుకుంటున్నావా !నీకోరికచూసి జనాంనవ్వుకుంటున్నారు . గత ఐదుసంవత్సరాలుగా 900 మందిని కాపలాదారులు గా పెట్టుకొనిఉంటే , ఇంతవరకు వారి కి అయిన ఖర్చుమొత్తాన్ని జగన్ నుండి వసూలుచేయాలి. ఒకవేల 900 మందిని పెట్టుకోవాలని ఉంటె , 2000 మందిని అయినా పెట్టుకో !నీసొంతడబ్బుతో.ఒకసాధారణ ఎమ్మెల్యేకి ఎంతమందిని రక్షణగా ఇవ్వాలో ప్రభుత్వం అంతమందిని ఇస్తుంది. ఎక్కువకావాలనుకుంటే ని ఇష్టమొచ్చినంత మందిని నీ సొంతడబ్బుతో ఏర్పాటుచేసుకో !ఇది ప్రజాయుగం. రాజులకాలం పోయింది.

సార్నెవెంకటసుబ్బయ్య .
9290617819

# టీటీడీ ధర్మకర్తల మండలిని పునరుద్ధరించాలి



ఆంధ్రప్రదేశ్ రాష్టంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత టీటీడీ పాలకమండలి చైర్మన్ , సభ్యులు తమ పదవులకు రాజీనామా చేసారు . ఈ ప్రక్రియ ద్వారా ధర్మకర్తల మండలి రద్దు చేయబడింది. తిరుమల క్షేత్రానికి సంబంధించి ముఖ్యమైన విధాన నిర్ణయాలు తీసుకోవడం లో ధర్మకర్తల మండలి కీలకపాత్ర పోషిస్తుంది. భక్తులకు నాణ్యమైన సేవలు, పూజలు, మరియు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం లో కీలక పాత్ర పోషిస్తారు. మండలి పునరుద్ధరణ ద్వారా, ఈ సేవలు మరింత ప్రామాణికంగా మరియు సమర్థవంతంగా నిర్వహించబడతాయి.నిధుల సక్రమ నిర్వహణకు మరియు ఆర్థిక పారదర్శకతను పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. నూతన సభ్యులు తీసుకొచ్చే కొత్త ఆలోచనలు, ఆర్థిక విధానాలు, నిధుల వినియోగం ఉత్తమంగా ఉండేలా చేయగలవు.పునరుద్ధరణ ద్వారా, ఆలయ అభివృద్ధికి సంబంధించి కొత్త ప్రాజెక్టులు, అభివృద్ధి అవకాశాలు ప్రవేశపెట్టడం సులభం అవుతుంది.భక్తుల సంక్షేమం మరియు వారి అభిరుచులను పరిష్కరించడానికి అధిక శ్రద్ధ పెట్టడం, సేవలను మెరుగుపరచడం వల్ల భక్తుల సంతృప్తి పెరుగుతుంది.భక్తుల మనోభావాలతో ముడిపడివున్న పవిత్ర తిరుమల క్షేత్రానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేయడంలో ముఖ్యమంత్రివర్యులు ప్రత్యేక చొరవచూపి ఎలాంటి వివాదాలకు తావులేని వ్యక్తులను సభ్యులుగా నియమించి టీటీడీ ని అభివృద్ధిపథం లో నడిపించాలి .

అప్పన్న గొనప9440733620

## పాడుబడ్డ 'బంగ్లా'తో
# జాగ్రత్త! భారత్!

భారత్ పొరుగుదేశం, మిత్రదేశం అయిన బంగ్లాదేశ్ లో తీవ్ర అస్థిరత్వం నెలకొంది. కొన్ని నెలలుగా పౌరుల ఆందోళనలు కొనసాగి, ప్రభుత్వపు నిర్వాకంతో తీవ్ర రూపం దాల్చి, చివరకు ఆ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి పారిపోయేంతగా గాడి తప్పాయి. ప్రస్తుతం అధ్యక్షుడి కోరిక మేరకు సైన్యం పరిస్థితిని అదుపులోకి తెచ్చుకొని, తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు దిశగా వివిధ పక్షాలతో, విద్యార్థి నాయకులతో సంప్రదింపులు జరుపుతోంది. పొరుగుదేశం రాజకీయ, పాలనా అస్థిరత్వంలో ఉండడం భారత్ కు చేటు. పాకిస్థాన్, చైనా దేశాలు, స్థానిక భారత్ వ్యతిరేక సమూహాల్ని మచ్చిక చేసుకుని ఆ దేశం లో పరపతి పెంచుకొనే అవకాశాల్ని మెరుగు పర్చు కుంటాయి. ఆ స్థితి కలుగకుండా మంచి స్నేహ సంబంధాల్ని కొనసాగించడానికి మన దేశం చాలా జాగ్రత్తగా అడుగులు వేయాల్సి ఉంది. ఎందుకంటే ఇప్పుడు గద్దె దిగిన షేక్ హసీనా ప్రభుత్వం మన దేశం తో మిత్రత్వం నెరిపింది. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడ్డాయి. వాణిజ్యం, దౌత్యం బల పడ్డాయి. అయితే ఆమె అక్కడ నియంత లా వ్యవహరించి చెడ్డ పేరు తెచ్చుకుంది. ప్రజాబలాన్ని దూరం చేసుకుని, రాజకీయ వ్యతిరేకుల్ని అణిచివేసి, ఉద్యమాలపై ఉక్కుపాదం మోపి, చివరకు తానే దేశం విడిచి పారిపోయే స్థితి తెచ్చుకుంది. కాబట్టి ఆమె (అవామీ లీగ్ పార్టీ) వ్యతిరేకులకు మనదేశం కూడా వ్యతిరేకంగానే కనబడుతుంది. వచ్చేది ఏ ప్రభుత్వమైనా, సైనిక పాలన అయినా మన దేశంతో వారి సంబంధాలు సానుకూలంగా ఉండేటట్లు చూసుకోవాలి. సరిహద్దుల నుండి అధిక సంఖ్యలో శరణార్థులు చొరబడే అవకాశం ఉంది. భారత్ కు వ్యతిరేకంగా ఆ దేశాన్ని వాడుకోడానికి పొంచి ఉన్న అంతర్జాతీయ శక్తులను కూడా ఓ కంట కని పెట్టుకుని ఉండాలి. ఎలాంటి సందేహం లేకుండా భారత్ ని నమ్మదగిన మిత్రునిగా బంగ్లాదేశ్ ప్రజలు, రాజకీయ పక్షాలు ముమ్ముందు కూడా భావించాలంటే అది సరైన దౌత్య నీతితోనే సాధ్యం.

డా. డి వి. జి. శంకర రావు, మాజీ ఎంపీ, .944083691

## బ్రిటన్ ఆశ్రయం కోరిన షేక్ హసీనా

ఢిల్లీ: రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో బంగ్లాదేశ్ లో అల్లకల్లోల పరిస్థితులు నెలకొనడంతో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా పదవి నుంచి వైదొలిగి దేశం వీడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్కు రాగా.. మరి కొంత కాలం ఇక్కడే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హసీనాకు భారత ప్రభుత్వం అనుమతులు ఇచ్చినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. షేక్ హసీనా రాజకీయ శరణార్థిగా యూకేలో ఆశ్రయం కోరినట్లు సమాచారం. దీనిపై బ్రిటన్ ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో యూకే ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చేవరకు ఆమె భారత్ లో ఉండేందుకు న్యూఢిల్లీ తాత్కాలిక అనుమతులు ఇచ్చినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఈ సమయంలో హసీనాకు భారత్ సంస్థాగతంగా పూర్తి సహకారం అందించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బంగ్లాదేశ్ తాజా రాజకీయ పరిణామాలపై బ్రిటన్ ప్రభుత్వం స్పందించింది. గత రెండు వారాలుగా అల్లర్ల కారణంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, ప్రాణ నష్టంపై ఐక్యరాజ్యసమితి నేతృత్వంలో దర్యాప్తు జరిపించాలని అభిప్రాయపడింది. ప్రభుత్వ మార్పు శాంతియుతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరింది. ఈ మేరకు యూకే విదేశాంగ కార్యదర్శి అధికారిక ప్రకటన విడుదల చేశారు. అయితే, ఇందులో షేక్ హసీనాకు ఆశ్రయమిచ్చే అంశాన్ని ప్రస్తావించకపోవడం గమనార్హం. హసీనా సోదరి రెహానా యూకే పౌరురాలు. ఆమె కుమార్తె తులిప్ సిద్దిఖీ ప్రస్తుతం లేబర్ పార్టీ తరఫున పార్లమెంట్ సభ్యురాలిగా ఉన్నారు. ప్రస్తుతం యూకేలో లేబర్ పార్టీనే అధికారంలో ఉంది. ఈ క్రమంలోనే హసీనా బ్రిటన్ ప్రభుత్వాన్ని ఆశ్రయం కోరినట్లు తెలుస్తోంది.

**మేఘాలయలో కర్ఫ్యూ..** మరోవైపు, బంగ్లాదేశ్లో నెలకొన్న కల్లోల పరిస్థితులను భారత ప్రభుత్వం నిశితంగా గమనిస్తోంది. దీనిపై చర్చించేందుకు అఖిలపక్షం సమావేశమైంది. బంగ్లా సరిహద్దు రాష్ట్రాలు కూడా అప్రమత్తమయ్యాయి. మేఘాలయలోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి నిరవధిక కర్ఫ్యూ విధిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అటు.. బంగ్లాలో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా రెచ్చగొట్టే వీడియోలు షేర్ చేయొద్దని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. వాటిని వ్యాప్తి చేస్తే రాష్ట్రంలో అసమ్మతి, అశాంతి రగిలే ప్రమాదం ఉందని హెచ్చరించింది.



# ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో రేవంత్ చర్చలు

- హైదరాబాద్ లో ట్రైజిన్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్
- రేవంత్ రెడ్డి బృందంతో ట్రైజీన్ టెక్నాలజీస్ ప్రతినిధుల భేటీ
- హైదరాబాద్లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చిన కంపెనీ
- ఆరు నెలల్లో కార్యకలాపాల ప్రారంభం
- వెయ్యి మందికిపైగా ఉద్యోగాలు, శిక్షణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. పెట్టుబడులే లక్ష్యంగా పలు సమావేశాల్లో పాల్గొంటున్నారు. నిన్న కాగ్నిజెంట్ సీఈఓతో పాటు సిగ్న కంపెనీ సీనియర్లతో రేవంత్ చర్చలు జరిపారు. అనంతరం అమెరికాలో ఉన్న కాన్సల్ జనరల్ ఆఫ్ ఇండియాతో లంచ్ మీటింగ్లో ఆయన పాల్గొననున్నారు. నేడు ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సీఎం రేవంత్ భేటీ కానున్నారు. ఈ రోజు పెప్సికో యాజమాన్యంతో రేవంత్ చర్చలు జరపనున్నారు. అలాగే హెచ్సీఏ సీనియర్ లీడర్షిప్తో రేవంత్ భేటీ అవనున్నారు. అనంతరం నేడు న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ వెళ్లనున్నారు. వాషింగ్టన్లో పలు ఆరోగ్య, టెక్నాలజీ సంస్థల ప్రతినిధులతో రేవంత్ భేటీ కానున్నారు. అనంతరం వాషింగ్టన్ నుంచి డల్లాస్ వెళ్లనున్నారు. కాగ్నిజెంట్ ప్రతినిధులతో నిన్న జరిగిన చర్చల్లో 10 లక్షల చదరపు అడుగుల్లో కొత్త క్యాంపస్ పెట్టడానికి ఒకే చెప్పింది. 15 వేల మందికి కాగ్నిజెంట్ ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది. రూ. 839 కోట్ల పెట్టుబడికి వాల్స్ కర్రా ఒకే చెప్పారు. సొంత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టమని ఎన్ఆర్ఐలకు రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ విజయంలో ఎన్ఆర్ఐల సహకారం ఉందని రేవంత్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్ల పాటు జరిగిన విధ్వంసంతో పాటు ఎనిమిది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను ఎన్ఆర్ఐలకు సీఎం వివరించారు. బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణకు స్వేచ్ఛ లభించిందని రేవంత్ అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి కోమటిరెడ్డి నేడు నేడు అమెరికా చేరుకోనున్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన కొనసాగుతోంది. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి న్యూయార్క్కు బయలుదేరిన రేవంత్ ఆదివారం మధ్యాహ్నానికి న్యూయార్క్ నగరానికి చేరుకున్నారు. ఇక్కడ ఆరు రోజుల పాటు పర్యటించనున్నారు. అనంతరం దక్షిణ కొరియాకు వెళ్తారు. ఈ పది రోజుల పాటు పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు ఉంటాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల రంగంలో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పలు అంతర్జాతీయ సంస్థల ప్రధాన కార్యాలయాల్లో కంపెనీల అధిపతులతో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశం కానుంది.

**హైదరాబాద్లో ట్రైజిన్:**
ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్ లో తమ అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సెంటర్ నెలకొల్పనుంది. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని అధికారుల బృందంతో ఆ కంపెనీ ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే సెంటర్ పై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ఈ కంపెనీ డేటా అనలిటిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్లకు అవసరమయ్యే ఇంటెలిజెన్స్ సొల్యూషన్స్ అందిస్తుంది. హైదరాబాద్ లో ట్రైజిన్ కంపెనీ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేండ్లలో 1,000 మందికి పైగా ఉద్యోగులను నియమించుకొని శిక్షణను అందిస్తుంది. ఈ కంపెనీ మొత్తం ఆదాయం 160 మిలియన్ డాలర్లకు పైగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ కంపెనీలో పని చేస్తున్న 2,500 మందిలో వెయ్యి మంది మన దేశంలో ఉండగా, ప్రస్తుతం హైదరాబాద్లో దాదాపు వంద మంది ఉన్నారు. మరో ఆరు నెలల్లోనే తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నట్లు ఈ కంపెనీ ప్రకటించింది. రెండు దశాబ్దాలకు పైగా ఐక్య రాజ్య సమితితో పాటు అనుబంధ విభాగాలకు ఈ కంపెనీ సాంకేతిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. గత ఏడాది నుంచి ట్రైజిన్ కంపెనీ తమ సేవలను అందుకుంటున్న సంస్థల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో పాటు ఫలితాలపై విశ్లేషణలు చేస్తోంది. అన్ని రంగాలలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఎంచుకుంది.

## బంగ్లాదేశ్ ప్రధాని హసీనాపై పోరాడింది 26 ఏళ్ల కుర్రాడే

- ఢాకా యూనివర్సిటీలో సోషియాలజీ విద్యార్థి నహిద్ ఇస్లామ్
- ఉద్యమాన్ని తుపానులా మార్చడంలో నహిద్ కీలకపాత్ర
- ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని అంగీకరించని ఆందోళనకారులు
- విద్యార్థులను శాంతింప చేసేందుకు ఆర్మీ చీఫ్ చర్చలు



ఢాకా: బంగ్లాదేశ్లో ఈ 26 ఏళ్ల కుర్రాడు చేసిన ఉద్యమం ఆ దేశ ప్రధాని పదవి కోల్పోయేట్లు చేసింది. ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసినా ఆందోళనకారులు శాంతించకుండా విధ్వంసాన్ని కొనసాగించడంతో మరో వంద మంది చనిపోయారు. దీంతో పరిస్థితిని సద్దుమణిగేలా చేసేందుకు తన తోటి ఉద్యమకారులతో కలిసి ఆర్మీచీఫ్తో భేటీ అయ్యాడు.

**చిన్న ఆందోళనగా మొదలై...**
బంగ్లాదేశ్లో ఏకంగా ప్రభుత్వాన్ని మార్చే స్థాయి ఆందోళనలు నిర్వహించింది ఓ 26 ఏళ్ల కుర్రాడు. చిన్న ఆందోళనగా మొదలైన రిజర్వేషన్ల ఉద్యమం ఏకంగా ప్రధాని హసీనా భవితవ్యాన్ని అంధకారం చేసింది. బంగ్లాదేశ్ పతాకాన్ని నుదుటకు చుట్టుకొని తరచూ ఆందోళనల్లో మీడియాకు కనిపించాడు. మొత్తం ఉద్యమాన్ని సమన్వయం చేశాడు. ఆ యువకుడి పేరు నహిద్ ఇస్లామ్. అతడు ఢాకా విశ్వవిద్యాలయంలో సోషియాలజీ విద్యార్థి. ఈ ఏడాది జులైలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నహిద్, మరికొందరు విద్యార్థులు ఆందోళన చేస్తుండటంతో పోలీసులు అరెస్టు చేశారు. తొలిసారి అతడు బంగ్లాదేశ్ ప్రజల దృష్టిని అప్పుడే ఆకర్షించాడు. ఆ తర్వాత అదే ఉద్యమం తుపానుగా మారి ప్రభుత్వాన్ని చుట్టుముట్టింది. ఈ ఘర్షణల్లో 300 మంది విద్యార్థులు మరణించారు. వీరిలో చాలా మంది వివిధ విశ్వవిద్యాలయాలకు చెందినవారు. దీంతో హసీనా పదవికి రాజీనామా చేసి భారత్కు వెళ్లిపోయారు. మంగళవారం సాయంత్రం నహిద్, ఇతర విద్యార్థి నాయకులు ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్తో భేటీ అయ్యారు. ఈ విద్యార్థుల బృందం సైన్యం లేదా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని అంగీకరించడంలేదు. నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనిస్ చీఫ్ అడ్వైజర్గా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. విద్యార్థి ఉద్యమం ఆమోదం లేని ఏ ప్రభుత్వాన్ని అంగీకరించబోమని నహిద్ ఫేస్బుక్ పోస్టులో పేర్కొన్నాడు. 1998 సంవత్సరంలో ఢాకాలో నహిద్ జన్మించాడు. అతడి తండ్రి ఓ టీచర్. అతడి సోదరుడు నఖిబ్. అతడు కూడా ఈ ఉద్యమంలో పాల్గొన్నాడు. తన సోదరుడి గురించి నఖిబ్ చెబుతూ "అతడు ఎప్పుడూ దేశంలో మార్పు రావాలని ఆకాంక్షించేవాడు. అతడిని పోలీసులు అరెస్టు చేసి.. స్పృహతప్పేలా హింసించారు. ఆ తర్వాత రోడ్డుపై పారేశారు. అయినా భయపడకుండా పోరాటాన్ని కొనసాగించాడు" అని పేర్కొన్నాడు.

# బంగ్లాలో కొనసాగుతున్న విధ్వంసం

- 440 దాటిన మృతుల సంఖ్య
- ఒకే హోటల్లో 24 మంది సజీవదహనం
- అదుపు చేసేందుకు తీవ్రంగా శమిస్తున్న ఆర్మీ



ఢాకా: బంగ్లాదేశ్లో విధ్వంసం కొనసాగుతోంది. విద్యార్థి సంఘాల ఆందోళనలతో దేశం అట్టుడుకుతోంది. సైన్యం పాలన కొనసాగుతున్న బంగ్లాలో హింసాత్మక ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా జషోర్ జిల్లాలో అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి షాహిన్ చక్లాదర్కు చెందిన జబీర్ ఇంటర్నేషనల్ హోటల్కు అల్లరిమూకలు నిప్పు పెట్టాయి. ఈ ఘటనలో 24 మంది సజీవ దహనమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఇందులో ఒకరు ఇండోనేషియా పౌరుడు కూడా ఉన్నట్లు సమాచారం. దీంతో బంగ్లాలో మృతుల సంఖ్య భారీగా పెరిగింది. 21 రోజులుగా కొనసాగుతున్న ఆందోళనల కారణంగా వందలాది మంది మృతి చెందారు. దీంతో ఇప్పటి వరకు మరణాల సంఖ్య 440కి చేరుకుంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సైన్యం తీవ్రంగా యత్నిస్తోంది. షేక్ హసీనా రాజీనామా చేసి దేశం వీడిన తర్వాత కొన్ని గంటల్లోనే 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. హోటల్కు నిప్పు పెట్టిన ఆందోళనకారులు అగ్నిమాపక సిబ్బంది రాకుండా అడ్డుకున్నారు.

**అదుపులోకి పరిస్థితి..**
హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నా.. దేశంలో పరిస్థితి అదుపులోకి వచ్చే సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది. హసీనాకు వ్యతిరేకంగా నిరసనల కారణంగా కొన్ని రోజులుగా మూసివేసిన పాఠశాలను తిరిగి తెరిచినట్లు సమాచారం. దుకాణాలు, కార్యాలయాలు తెరుచుకున్నాయి. దీంతో పరిస్థితి కాస్త అదుపులోకి వచ్చినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్లకు స్వస్తి పలికి ప్రతిభకు పట్టం కట్టాలని మొదలైన ఆందోళనలు పీఎం పీఠాన్ని కూల్చేశాయి. పదవిని వీడి భారత్కు చేరుకున్న షేక్ హసీనా త్వరలో శరణార్థిగా లండన్కు వెళ్లనున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే హింసాత్మక ఘటనలు పెరగకుండా సైనిక ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోంది.

# బంగ్లాదేశ్ పార్లమెంట్ రద్దు

- ఆర్మీ చీఫ్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం
- ప్రతిపక్ష నేత, మాజీ ప్రధాని ఖలీదా జియా జైలు నుంచి విడుదల
- జులై 1 నుంచి అరెస్టయిన వారిని విడుదల చేసే ప్రక్రియను ప్రారంభం



ఢాకా: బంగ్లాదేశ్ పార్లమెంట్ను రద్దు చేస్తున్నట్లు అధ్యక్షుడు షహబుద్దీన్ మంగళవారం ప్రకటించారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోయి దేశాన్ని వీడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే దేశ పార్లమెంట్ను రద్దు చేస్తున్నట్లు అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ మంగళవారం ప్రకటించారు. దీంతో దేశంలో త్వరలోనే తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానుంది. "త్రివిధ దళాల అధిపతులు, పలు రాజకీయ పార్టీల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు, ఉద్యమ నాయకులతో అధ్యక్షుడు షహబుద్దీన్ చర్చలు జరిపారు. అనంతరం ఈ ఏడాది జనవరిలో ఎన్నికైన పార్లమెంట్ ను రద్దు చేస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు" అని అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. అంతేగాక, ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ఛైర్పర్సన్, మాజీ ప్రధాని ఖలీదా జియా కూడా జైలు నుంచి విడుదలైనట్లు ఈ ప్రకటనలో వెల్లడించారు. ఆందోళనల నేపథ్యంలో జులై 1 నుంచి ఆగస్టు 5 వరకు అరెస్టయిన వారిని విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు అధ్యక్ష కార్యాలయం తెలిపింది. ఇప్పటికే చాలా మందిని జైలు నుంచి విడుదల చేసినట్లు పేర్కొంది. పార్లమెంట్ రద్దుతో త్వరలోనే దేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ఆర్మీ చీఫ్ జనరల్ వకార్-ఉజ్-జమాన్ నేతృత్వంలో ఈ ప్రభుత్వం ఏర్పడనుంది. కొద్ది నెలల్లోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించి కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ ఏడాది జనవరిలో జరిగిన ఎన్నికలను బీఎన్పీ, దాని మిత్రపక్షాలు బహిష్కరించిన సంగతి తెలిసిందే. తీవ్ర ఆందోళనల నడుమ జరిగిన ఆ ఎన్నికల్లో షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ మరోసారి విజయం సాధించింది. దీంతో ప్రధానిగా హసీనా బాధ్యతలు చేపట్టారు. అయితే, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఇటీవల జరిగిన ఆందోళనలు తీవ్ర హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలోనే ఆమె రాజీనామా చేయాలని సైన్యం అల్టిమేటం ఇచ్చింది. దీంతో పదవి నుంచి దిగిపోయిన హసీనా దేశాన్ని వీడారు. యూకేలో ఆమె ఆశ్రయం కోరినట్లు సమాచారం. ప్రస్తుతం ఆమె భారత్లోనే ఉన్న సంగతి తెలిసిందే.

## రుణమాఫీ కాలేదని రైతులు చెబుతున్నారు

- రుణమాఫీపై కాల్ సెంటరు ఏర్పాటు చేశాం
- మాఫీకి ప్రాతిపదిక ఏమిటో రైతులకు తెలియడం లేదన్న కేంద్రమంత్రి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:బీజేపీ కార్యాలయంలో రుణమాఫీకి సంబంధించి కాల్ సెంటర్ను ఏర్పాటు చేశామని, దీనికి వేల ఫోన్ కాల్స్ వస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో 'హర్ ఘర్ తిరంగా', స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు.
బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్కు చాలా ఫోన్లు వస్తున్నాయని, తమకు రుణమాఫీ కాలేదని రైతులు ఫోన్ చేసి మరీ చెబుతున్నారన్నారు. రుణమాఫీ కాకపోవడంతో వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. రుణమాఫీకి ప్రాతిపదిక ఏమిటో తెలియడం లేదని రైతులు చెబుతున్నారన్నారు. వచ్చే నాలుగున్నరేళ్లు బీజేపీ నేతలు కష్టపడి పని చేయాలని సూచించారు. తెలంగాణలో బీజేపీకి 36 శాతం మంది ఓటేశారని గుర్తు చేశారు. ప్రజల తీర్పును సవాల్గా తీసుకొని అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్ట్ 15న ఎర్రకోటపై 11వసారి మోదీ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయనున్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలన్నారు.

# ఇతర రాష్ట్రాలవారు లోకల్ అవుతారు

**మన విద్యార్థులకు అన్యాయం చేస్తారా?**
**జీవో 33 ప్రకారం మన విద్యార్థులకు నష్టం జరుగుతుంది**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తమ హయంలో నాలుగేళ్లు గరిష్ఠంగా ఎక్కడ చదివితే అదే స్థానికతగా గుర్తించామని వెల్లడించారు. మెడిసిన్ సీట్ల విషయంలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేస్తారా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. స్థానికత విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అనుమానాస్పదంగా కనిపిస్తోందన్నారు.
జీవో 33 ప్రకారం నిర్దేశించిన స్థానికతలోని అంశాలు, ప్రభుత్వం వేలితో విద్యార్థుల కళ్లను పొడిచినట్లే ఉన్నాయన్నారు. 9 వ తరగతి నుంచి 12 తరగతి వరకు మన వద్ద చదివిన విద్యార్థులే స్థానికులు అవుతారని ప్రభుత్వం చెబుతోందని, ఈ నిర్ణయం ప్రకారం చాలామంది ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణలో లోకల్ అవుతారన్నారు. హైదరాబాద్లో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు ఉన్నందున ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు చాలామంది ఇక్కడే విద్యాభ్యాసం చేస్తున్నారని గుర్తు చేశారు. కొత్త నిబంధనల ప్రకారం వారంతా తెలంగాణలో లోకల్ అవుతారన్నారు. అలాగే ఇతర రాష్ట్రాలలో చదివే మన విద్యార్థులు నాన్ లోకల్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. 2023-24 విద్యాసంవత్సరం వరకు 6 వ తరగతి నుంచి 12 తరగతి వరకు నాలుగేళ్లు గరిష్ఠంగా ఎక్కడ చదివితే అదే స్థానికతగా తాము గుర్తించామన్నారు.
దాని కారణంగా మన విద్యార్థులు ఇంటర్మీడియెట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పటికీ వారు లోకల్గానే పరిగణించబడే వారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం చెబుతున్న కొత్త నిబంధనల ప్రకారమైతే వేలాదిమంది ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణలో లోకల్ అవుతారని, మన విద్యార్థులు మెడికల్ సీట్లు కోల్పోయే ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా... గతంలో అనుసరించిన విధానాన్నే అనుసరించాలని డిమాండ్ చేశారు.

# బంగ్లా సరిహద్దుల్లో హై అలర్ట్


- బంగ్లా పరిణామాలపై కేంద్ర మంత్రుల అత్యవసర భేటీ
- బంగ్లా జనాభాలో కోటి మంది హిందువులు
- ఉగ్రవాదులకు మద్దతు లభించే అవకాశంపై సమీక్ష



ఢిల్లీ: బంగ్లాదేశ్ పరిణామాలు భారత్కి ఆందోళనకరంగా మారాయి. భారత్ అనుకూల నేత షేక్ హసీనాను దేశం వదిలిపారిపోయేలా అక్కడ హింస చెలరేగింది. ప్రస్తుతం ఆమె భారత్ రక్షణలో ఉన్నారు. త్వరలోనే యూకేలో ఆశ్రయం పొందేందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో భారత్తో అతిపెద్ద సరిహద్దును పంచుకుంటున్న బంగ్లాదేశ్లో అస్థిర పరిస్థితులు భారత్కి ఇబ్బందికరంగా మారాయి. దీనికి తోడు తాత్కాలిక ప్రభుత్వంలో చేరబోతున్న ఖలిదా జియా ఆమెకు సంబంధించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్పీ), జమాతే ఇస్లామీ పార్టీ రెండూ భారత వ్యతిరేక ధోరణులను అవలంభించే. ఇన్నాళ్లు షేక్ హసీనా పాలనలో ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేసింది. రానున్న ప్రభుత్వంలో ఈ రాడికల్ ఉగ్రవాద సంస్థలకు పూర్తి మద్దతు లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే భారత్ హైఅలర్ట్ ప్రకటించింది. తాజాగా బంగ్లాదేశ్ లో నెలకొన్న పరిస్థితులపై, శాంతిభద్రతలపై చర్చించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ రోజు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్తో సమావేశమయ్యారు. నిన్న షేక్ హసీనా ఢాకా నుంచి ఢిల్లీ రావడంతో బంగ్లా సరిహద్దుల్లో భద్రతను పటిష్టం చేశారు. అక్రమ వలసలపై నిఘా పెట్టడంతో పాటు బంగ్లాలో నివసిస్తున్న భారతీయులు, మైనారిటీలైన హిందువుల పరిస్థితిపై ఆందోళన నెలకొంది. బంగ్లాదేశ్లో దాదాపుగా 17 కోట్ల మంది జనాభాలో కోటికి పైగా హిందువులు ఉన్నారు. పలుచోట్ల భారత మహిళలు, యువతులపై అకృత్యాలకు తెగబడుతున్నట్లు సమాచారం.

# హసీనా ఎటు వెళ్తున్నారు?

- ఆమె ఫ్లైట్ గురించి నెట్టింట ఆసక్తి
- ఎయిర్ఫోర్స్కు చెందిన %AJAX%1431 విమానంపై ఫోకస్
- రియల్టైమ్ ట్రాక్ చేసిన 29వేల మంది యూజర్లు
- మరిన్ని విమానాలను కూడా ట్రాక్ చేసిన నెటిజనులు






ఢాకా: రాజీనామా అనంతరం షేక్ హసీనా ఎటు వెళ్తున్నారనేదానిపై నెట్టింట ఆసక్తి నెలకొంది. దీంతో ఆమె ప్రయాణిస్తున్న విమానం గురించి నెట్టింట ఆసక్తి నెలకొంది. బంగ్లాదేశ్లో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చిన వేళ ప్రధాని పదవికి రాజీనామా చేశారు షేక్ హసీనా. ఆ వెంటనే ఆమె దేశం విడిచి వెళ్తున్నారంటూ వార్తలు వచ్చాయి. దీంతో ఆమె ఎక్కడికి వెళ్లున్నారోనంటూ ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. దీంతో బంగ్లాదేశ్ నుంచి బయల్దేరిన విమానాలను ట్రాక్ చేయడం మొదలు పెట్టారు నెటిజన్లు. బంగ్లాదేశ్ ఎయిర్ఫోర్స్కు చెందిన %ఇూజీూఠ%1431 విమానంలోనే ఆమె ప్రయత్నిస్తున్నారని భావించి ఆ విమానాన్ని ఎక్కువ మంది ట్రాక్ చేశారట. విమాన రాకపోకలను ఆన్లైన్లో నిత్యం ట్రాక్ చేసే ఫ్లైట్రాడార్24.కామ్ వెబ్సైట్ ఈ విషయాన్ని వెల్లడించింది. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలుచుకుని తిరుగు ప్రయాణమైన టీమ్ ఇండియా ప్రయాణిస్తున్న ఎయిరిండియా విమానాన్నీ ఇలానే ట్రాక్ చేశారు. ఏ క్షణంలో ఎక్కడుందో తెలుసుకున్నారు. అప్పట్లో సుమారు 10 వేల మంది రియల్టైమ్లో ట్రాక్ చేశారు. అదే రీతిన షేక్ హసీనా ప్రయాణిస్తున్న విమానంగా భావించి బంగ్లాదేశ్ ఎయిర్ఫోర్స్ విమానాన్ని ఏకంగా 29 వేల మంది యూజర్లు ట్రాక్ చేశారట. అంతేకాదు ఆమె రాజీనామా అనంతరం ఢాకా నుంచి బయల్దేరిన ఇతర విమానాల గురించీ ఆరా తీశారని ఆన్లైన్ ట్రాకర్ పేర్కొంది.

## 22 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో : నాగార్జునసాగర్ ఎగువ భాగాన భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రాజెక్టులన్నీ నిండి అన్ని ప్రాజెక్టుల క్ర స్ట్ గేట్లను లేపి దిగువకు నీటిని విడుదల చేస్తుండడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద భారీ జలకళ కొనసాగుతుంది. దీంతో మంగళవారం నాడు నాగార్జునసాగర్ వద్ద ప్రాజెక్ట్ అధికారులు 22 క్రస్ట్ గేట్లను పది అడుగుల మేరకు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం నాగార్జునాసాగర్ జలాశయం నీటిమట్టం 590 అడుగులకు గాను 585.20 అడుగుట నీటిమట్టం నిలువ ఉంది. కాగా ప్రాజెక్ట్ జలాశయం 312 టిఎంసిలకు గాను ప్రస్తుతం 298.0121 టిఎంసిల నీరు నిల్వ ఉంది. సాగర్ ప్రాజెక్ట్ నుండి రైట్ కెనాల్ ద్వారా 8067 క్యూసెక్కుల నీటిని, లెఫ్ట్ కెనాల్ ద్వారా 8108 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 28 వేల 420 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్బిసి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, నాగార్జునసాగర్లోని 22 క్రస్ట్ గేట్ల నుండి పది అడుగుల మేరకు ఎత్తి 3,37,190 క్యూసెక్కుల నీటిని దిగువ రివర్లోకి నీటిని విడుదల చేస్తున్నట్లు ఎన్ఎస్పీ ఛీఫ్ ఇంజనీర్ నాగేశ్వర రావు తెలిపారు. కాగా శ్రీశైలం జలాశయం నుండి నాగార్జున సాగర్కు 355165 క్యూసెక్కుల భారీ వరద నీరు వచ్చి చేరుతుంది.

# అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు

- చండూర్ డబుల్ బెడ్రూం రోడ్డు నిర్మాణంలో ఆలస్యమైనందుకు క్షమించాలి
- చండూరు పట్టణాన్ని అద్దంలా తీర్చిదిద్దుతా
- మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి



చండూర్ మేజర్ న్యూస్: మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిలో అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో తీర్చి దిద్దుతానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన చండూర్ మున్సిపల్ పరిధిలోని 9 కోట్ల 80 లక్షల రూపాయలతో మంజూరైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమృత్ పథకం కింద మంచినీల్ల పైప్లైన్కు, రెండు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిలో అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని అదేవిధంగా చండూర్ డబుల్ బెడ్రూం రోడ్డు నిర్మాణంలో ఆలస్యమైనందుకు క్షమించాలని కోరారు. మున్సిపల్ ప్రజల త్రాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు సుమారు 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల రెండు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను శంకుస్థాపన చేశారు. ట్యాంకులను సుమారు 9 కోట్ల 80 లక్షల రూపాయలతో మంజూరైన వాటర్ ట్యాంకు పైపులైన్లకు శంకుస్థాపనలు చేశారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలోని గద్దర్ ప్రథమ వర్ధంతి, ప్రొఫేసర్ కొత్తపల్లి శంకర్ జయంతి, పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. బంగారుగడ్డలో జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రతి ఒక్కరు మొక్కలు విధిగా నాటాలని సూచించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మున్సిపల్ ఛీఫ్ సెక్రటరీ దానకిషోర్ 1000 కోట్లు తెచ్చి చౌటుప్పల్ చండూర్ మున్సిపల్ పట్టణానికి అధిక నిధులు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, మంచుకొండ కీర్తి అన్నపర్తి శేఖర్, కొండ్రెడ్డి యాదయ్య, తోకల వెంకన్న, గుంటి వెంకటేశం, సంకోజ్ దుర్గమ్మ, మండల పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, డాక్టర్ కోడి శ్రీనివాసులు గ్రామశాఖ అధ్యక్షులు, అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో విద్యాహక్కు చట్టం అమలు బాగుంది

**ప్రశంసించిన జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్ లో సోమవారం జరిగిన జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమలుతీరును జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రశంసించిందని ఏపీ విద్యాహక్కు చట్టం నోడల్ అధికారి డి.మధుసూదనరావు గారు తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ తరవున విద్యాహక్కు చట్టం నోడల్ అధికారి శ్రీ డి మధుసూదన రావు గారు పాల్గొని ఆంధ్రప్రదేశ్ లో విద్యాహక్కు చట్టం అమలు తీరు తెన్నులను, సెక్షన్ 32 ప్రకారం నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను, విద్యార్థులకు కల్పిస్తున్న రక్షణలను, సెక్షన్ 12 (1)సి ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో కల్పించిన ప్రవేశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ నుండి ఆర్టీఈ కన్సల్టెంట్ డా. కె. పెంచలయ్య, సహాయ సంచాలకులు పి.శ్రీనివాసరావు, శరత్ బాబు, సంధాని భాషా తదితరులు హాజరయ్యారు.




## తెనాలికి చెందిన పానీపూరి వ్యాపారికి రాష్ట్రపతి నుంచి పిలుపు

ఏపీ బ్యూరో, సూర్యప్రధాన ప్రతినిధి: తెనాలి బాలాజీరావుపేటకు చెందిన వీధి వ్యాపారి గణేశ్ కి ఢిల్లీ నుంచి ఆహ్వానం అందింది.

పానీపూరీ బండి నడువుతున్న ఎం.చిరంజీవికి ఈనెల 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ నుంచి ఆహ్వానం అందింది. వ్యాపారవృఎద్ధికి తెనాలి వురపాలక పట్టణ పేదరిక నిర్మూలన కింద తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించినందుకు ఆహ్వానం అందింది. కాగా నుంచి ఈయన ఒక్కరే ఎంపిక కావడం విశేషం.



# 12 నుండి 2 నెలల పాటు అవగాహన సదస్సులు

● 18లైన్ డిపార్ట్‌మెంట్‌ల సహకారంతో రాష్ట్రంలో హెచ్ఐవీ వ్యాప్తి శాతం జీరో లక్ష్యంగా పనిచేద్దాం ● దేశంలో వ్యాధి విస్తరణను సమర్థవంతంగా అడ్డుకోవడంలో మన రాష్ట్రం 2వ స్థానంలో ఉంది ● హెచ్ఐవీ సోకినా మందులు వాడతూ సాధారణ జీవనం సాగించవచ్చు ● వ్యాధిగ్రస్థులపై వివక్ష చూపడం మంచి పద్ధతి కాదు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది: హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిపై సమాజంలో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ(ఏపీశాక్స్) ఏపీడీ డాక్టర్ సరస్వతి అన్నారు. మన రాష్ట్రం నుండి పూర్తిగా వ్యాధిని తరిమివేసేవరకు మనం విశ్రమించకూడదని పిలువునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ వారి ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖలతో రాష్ట్ర స్థాయి జాయింట్ వర్కింగ్ గ్రూప్ కమిటీ సమావేశం విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్ లో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ఐఈసీ జేడీ డాక్టర్ మంజుల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సరస్వతి మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ ప్రభుత్వ శాఖల యొక్క బాధ్యతను మరియు వారి సహకారం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వంద మంది కన్నా ఎక్కువ సంఖ్యలో పనిచేస్తున్న సంస్థల్లో ఒక కంప్లైంట్ అధికారిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హెచ్ఐవీ పరీక్షలు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని, అందరూ ముందుకు రావాలని డాక్టర్ సరస్వతి కోరారు. 12 నుండి 2 నెలల పాటు దేశవ్యాప్త పిలువులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవగాహన సదస్సుల నిర్వహణలో 18లైన్ డిపార్ట్ మెంట్ లు సహకారం అందించడానికి ముందుక రావడం హర్షనీయమన్నారు. అందరి సహకారంతో 2030 నాటికి వ్యాధి వ్యాప్తి జీరో పర్సంటేజ్ సాధించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుదామన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాధిపై అవగాహన పెంచుకోవడటంతో కొత్తగా నమోదవుతున్న కేసుల సంఖ్య అతి తక్కువగా నమోదవుతున్నాయని, ఇక అత్యుత్తమ మందులు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు వాటిని క్రమం తప్పకుండ వాడే విధంగా వారిలో చైతన్యం కలిగించడంలో విజయం సాధించడంతో రాష్ట్రంలో వ్యాధి తీవ్రతతో మృఎతి చెందే వారి సంఖ్య తగ్గిపోయిందని, ఇది అభినందించదగ్గ విషయమని డాక్టర్ సరస్వతి అన్నారు.

ఐఈసీ, జేడీ డాక్టర్ మంజుల మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ఒక అంబుడ్స్ మెన్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో డిఎం అండ్ హెచ్ వో అంబుడ్స్ మెన్ గా ఉంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి ఇన్ టెన్సిఫైడ్ క్యాంపెయిన్ ప్రోగ్రాంను ఈ నెల 12న వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. దీంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఇలా 2 నెలల పాటు అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. మొదటి వారం హెచ్ఐవీ సంక్రమించే మార్గాలు, నివారణ చర్యలు, 2వ వారం హెచ్ఐవీపై అనుమానాలు, అపోహలు, 3వ వారం హెచ్ఐవీ సంక్రమించే రిస్క్ అవగాహన మరియు సేవల ప్రచారం, 4వ వారం జాతీయ టోల్ ఫ్రీ ఎయిడ్స్ హెల్ప్ లైన్ -1097పై అవగాహన, 5వ వారం కండోమ్ మరియు సురక్షిత లైంగిక అలవాట్లపై ప్రచారం, 6వ వారం ఎస్టీఐ నివారణ మరియు చికిత్స, 7వ వారం మద్యపానం మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగం, 8వ వారం స్టిగ్మా మరియు వివక్షపై రాష్ట్రవాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వివరించరు. వ్యాధి సంక్రమించిన తరువాత పూర్తిగా నయం చేయడం సాధ్యం కాదు కాని ట్రీట్ మెంట్ తో సాధారణ జీవనం మాత్రం సాధ్యమేమన్నారు. రాష్ట్రంలో 96 ఎన్జీవో సంస్థలు ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి వారిని చైతన్య పరుస్తున్నాయని చెప్పారు. వ్యాధి ఉన్న గర్భిణీ నుండి బిడ్డకు ఈ వైరస్ సంక్రమించకుండ వైద్యుల సూచనలు, సలహాలతో ఆరోగ్యవంతమైన బిడ్డ కు జన్మనివ్వవచ్చన్నారు. కార్యక్రమంలో భాగంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్రంలో వ్యాధి ప్రభలకుండ తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జేడీ డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ కామేశ్వర ప్రసాద్, డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, జె. ఎస్తేర్ తంబురాజ్, ఎం. శ్రీనివాసరావు, రాజేష్ కుమార్, ఎ.ఎస్. రేణుక, బి. వినయ్ కుమార్, జి. మంగమ్మ, ఎస్ కె రహనా బేగం, పి. వెంకట్, డాక్టర్ జయకృఎష్ణ, డాక్టర్ నిర్మలా గ్లోరీ తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేటలో పథకం ప్రకారం దాడి: జగన్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఒక పథకం ప్రకారమే జగ్గయ్యపేట నియోజకవర్గం నవాబుపేటలోని ఇద్దరువైసీపీ కార్యకర్తలపై దాడి జరిగిందని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. దాడిలో గాయపడిన ఇద్దరు కార్యకర్తలను మంగళవారం శిజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..నవాబు పేటలో పథకం ప్రకారం తమ కార్యకర్తలపై కర్రలతో దాడి చేశారని, సుమారు 20 మంది ఈ దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఇలాంటి సంఘటనలతో చంద్రబాబు ఏమీ సాధిస్తారని ఆయన ప్రశ్నించారు. ఏపీలో శాంతి భద్రతలు పూర్తిగా అదువు తప్పాయని, ఇప్పటికైనా గవర్నర్ జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వైసీపీకి గుడ్ బై చెబుతున్న నాయకులు

● ప్రకాశం నుంచి శిద్దా రాఘవరావు
● గుంటూరు నుంచి కిలారు రోశయ్య, మద్దాలి గిరిధర్
● పిఠాపురం నుంచి పెండెం దొరబాబు
● విశాఖ నుంచి ఐదుగురు కార్పొరేటర్లు జనసేనలో చేరిక



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సార్వత్రిక ఎన్నికల ఫలితాల తరువాత వైసీపి నుంచి పలువురు నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. కొందరు టీడీపీలోనూ, మరి కొందరు జనసేన పార్టీలో చేరుతున్నారు. వీరు కాకుండా పార్టీ నుంచి భారీ ఎత్తున వలసలు జరిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో వినపడుతోంది. ప్రధానంగా ప్రకాశం, గుంటూరు, పిఠాపురం, విశాఖ నుంచి ఈ వలసలు ప్రారంభం అయ్యాయి. ప్రకాశం జిల్లాకు చెందిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మొదటి వైసీపికి రాజీనామా చేశారు. ఆయన గతంలో తెలుగుదేశం పార్టీ నుంచే వైసిపీలో చేరారు. ప్రస్తుతం ఆయన ఏ పార్టీలో చేరనున్నారు అనే విషయాన్ని స్పష్టం చేయకపోయినా...టీడీపీలోనే చేరుతారని రాజకీయవర్గాల్లో వినపడుతోంది. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు పార్టీకి రాజీనామా చేయడానికి సిద్దమైనట్లు పార్టీ వర్గలు చెబుతున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేని కాదని వంగా గీతకు పిఠాపురం సీటు ఇవ్వడం పట్ల ఆయన వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. తనను కాదని, వంగా గీతకు సీటు ఇవ్వడం వలన అత్యధిక మెజార్టీ జనసేనకు వచ్చిందని ఆయన చెబుతున్నారు. కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి, వారి సూచనల మేరకు ఏ పార్టీలో చేరేది స్పష్టం చేస్తానని ఆయన చెబుతున్నారు. గుంటూరుకు చెందిన మాజీ శాసన సభ్యులు కిలారు రోశయ్య, మద్దాలి గిరిధర్ లు వైసీపీకి రాజీనామా చేశారు. ఇంకా ఏ పార్టీలో చేరతారనే విషయం స్పష్టం చేయలేదు. అదే విధంగా మంగళవారం విశాఖపట్టణానికి చెందిన కార్పొరేటర్లు వైసీపీని వీడారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఐదుగురు కార్పొరేటర్లకు పవన్ కల్యాణ్ ( ) కండు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జనసేనలో చేరికలు ప్రారంభం అయ్యాయి. ఇన్నాళ్లూ ప్రభుత్వ పనుల్లో బిజీగా ఉన్నాను. నాకు ఇష్టమైన విశాఖపట్టణం నుంచే జనసేనలోకి చేరికలు ప్రారంభం కావడం సంతోషంగా ఉంది. వైసీపీ నాకు వ్యక్తిగతంగా శత్రువు కాదు. ఇదే విషయం చాలా సార్లు చెప్పాను. రాష్ట్ర అభివృఎద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం. జనసేన పార్టీలో చేరిన వారందరికీ నా తరవున ధన్యవాదాలు. మీ సేవలను పార్టీ గుర్తిస్తుంది. అందరం కలిసి పని చేద్దాం.. ప్రజలకు సేవ చేద్దాం. భవిష్యత్‌లో విశాఖపట్టణం కార్పొరేషన్‌లో కూటమి విజయకేతనం ఎగుర వేయాలి అని పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## దోషిని కఠినంగా శిక్షిస్తాం

● బాలికపై లైంగిక దాడి అమానవీయం, అమానుషం
● ఇటువంటి దాడులను సమాజంలో ప్రతిఒక్కరు ఖండించాలి
● సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కె. పార్థ సారధి



ఏలూరు, సూర్య బ్యూరో: అభంశుభం తెలియని చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడటం అమానవీయం, అమానుషమని సభ్యసమాజం తలదించుకునే సంఘటనకు పాల్పడిన దోషిని ఖఠినాతి కఠినంగా శిక్షిస్తామని చిన్నారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఇటువంటి దాడులను ప్రతిఒక్కరు ఖండించాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృఎహ నిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్థ సారధి తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడు రూరల్ మండలం పల్లెర్లమూడి గ్రామంలో హత్యాచారానికి గురై విజయవాడ పాత పాతప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను, కుటుంబ సభ్యులను మంగళవారం మంత్రి కె. పార్థ సారధి పరామర్శించి చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ మానవత్వాన్ని మరచి తాగుబోతు అత్యంత అమానుషమైన చర్యలకు పాల్పడటం దురదృఎష్టకర సంఘటన అన్నారు. ఇటువంటి ఘటనలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే ఘటనకు పాల్పడిన దోషిని గుర్తించాలని జిల్లా యంత్రాంగాన్ని, పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,హోమ్ మంత్రి వంగలపూడి అనిత తక్షణమే స్పందించి దోషులను గుర్తించాలని పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేశారన్నారు. పోలీస్ అధికారులు రంగంలోకి దిగి సంఘటన జరిగిన తీరును ఆధారంగా అనుమానితున్ని గుర్తించి రెంటచింతల సమీపంలో అరెస్ట్ చేసి అదువులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

## ఆధారం లేకున్నా ఆమోదముద్ర

● అన్నమయ్య జిల్లాలో అడ్డగోలుగా అమ్ముడుపోతున్న సబ్ రిజిస్ట్రార్లు
● కుప్పలు తెప్పలుగా కంప్లయింట్లు, కేసులు
● హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణపై బాధితులు హర్షం




అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: అమ్మేది యజమాని కానప్పుడు ఆ డాక్యుమెంటుకు ఆమోదముద్ర వేసినవాళ్లనే అమ్మినోళ్లుగా పరిగణించాల్సి వస్తుంది. ఈ లెక్కన చూస్తే అన్నమయ్య జిల్లాలో విలువైన ప్రభుత్వ, ప్రజల ఆస్తులతో పాటు దేవస్థానం భూములను కూడా సబ్ రిజిస్ట్రార్లే అమ్మేస్తున్నారు. ఏ ఒక్క ఆధారం లేకున్నా రిజిస్ట్రేషన్ చేసేసిన డాక్యుమెంట్లు, ఆన్లైన్లో ఒకరి పేరున్నా మరొకరి పేరుతో రిజిష్టరైన డాక్యుమెంట్లు కోకొల్లలుగా ఉన్నాయి. మరీ ఇబ్బందికరం అనిపిస్తే కనీసం రిజిస్ట్రేషన్ చేసే రోజైనా ఆన్లైన్లో పేరు పెట్టించుకోమని సబ్ రిజిస్ట్రార్లే సలహా ఇచ్చి మరీ రిజిస్ట్రేషన్ చేసేసిన దాఖలాలు కూడా అనేకం ఉన్నట్లు బాధితులు చెబుతున్నారు. ఇలాంటి రిజిస్ట్రేషన్లు ఆన్లైన్లో కూడా కనిపించవు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో అవినీతి తహసీల్దార్ ఆఫీసులకు ఏ మాత్రం తీసిపోని స్థాయికి చేరింది. సబ్ రిజిస్ట్రార్లు ఆమోదముద్ర వేస్తున్న డాక్యుమెంట్లకు అనుగుణంగా ఆర్.హెచ్.లను కూడా మార్చేస్తున్నారని చాలామంది గగ్గోలు పెడుతున్నారు. రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అయితే ఓ చిరు ఉద్యోగి ఏ డాక్యుమెంటునైనా చించి జేబులో పెట్టుకు పోవడం, ఏ పేపరునైనా తెచ్చి రికార్డుల్లో అతికిం చడం అలవోకగా చేసేస్తుంటాడని బలమైన ఆరోపణలున్నాయి. అతను సబ్ రిజిస్ట్రార్ రైట్ హ్యాండ్ కావడంతో ఆడింది ఆటగా, పాడింది పాటగా సాగిపోతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యంత దయనీయమైన విషయం ఏమంటే ఈ అక్రమాలన్నీ చూడగానే అర్థమైపోతాయని, కానీ ఆ మాత్రం చూసే అధికారులు కూడా కరువైపోయారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ భూములను అమ్మేస్తున్న ఏపీఐఐసీ..** జిల్లాలో అక్కడక్కడా ఏపీఐఐసీ అనధికారిక ప్రాజెక్టులు నడువుతోందన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఇలాంటి ప్రాజెక్టులు కేవలం విలువైన భూములను అక్రమార్కులకు అప్పగించడానికే నడువుతుంటారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు. రాజంపేట మండలంలోని బోయినపల్లె వద్దనున్న కోట్లాది రూపాయల విలువ చేసే కొన్ని భూములను 22ఏ లోంచి తీసేయాలని ఏపీఐఐసీ కలెక్టరుకు లేఖ రాయడం, హక్కు పత్రాలు లేవంటూ ఆయన దానిని తిప్పి పంపడం, ఆ తర్వాత ఆ భూముల్లో కొన్ని రిజిస్ట్రేషన్ జరిగిపోవడం ఈ ఆరోపణలకు బలాన్ని చేకూర్చుతోంది. 22ఏ లోంచి తీసేయడానికే కావాల్సిన ఆధారాలు లేనప్పుడు వాటిని ఎలా రిజిస్ట్రేషన్ చేశారనే ప్రశ్న తలెత్తుతోంది.

**రెవెన్యూ అక్రమార్కులకు అడ్డాగా అన్నమయ్య..** అన్నమయ్య జిల్లా ఏ టైంలో ఏర్పడిందోగానీ అక్రమాలు తారాస్థాయికి చేరిపోయాయి. ఆర్డీవోలు సైతం వీఆర్ కు పోవడం, సస్పెండ్ కావడం, కలెక్టర్ అంతటోడిపై కోర్టు ధిక్కరణ కేసులు నమోదు కావడం, ఆపై సస్పెండ్ కావడం, ప్రధానమంత్రికి, రాష్ట్రపతికి సైతం ఆయనపై ఫిర్యాదులు పోవడం, విచారించి చర్యలు తీసుకోవాల్సిందిగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం, ఇటీవల మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీసులో కీలకమైన రికార్డులు కాల్చివేయడం లాంటి పతాక స్థాయి సంఘటనలు చోటుచేసుకున్నాయి.

అయితే వారం రోజుల క్రితం సీనియర్ జర్నలిస్టు ఆకేపాటి శివశంకర్ రెడ్డి రాజంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో అవినీతిపై ఆ శాఖ కడప డీఐజీకి ఫిర్యాదు చేశారు. కనీసం 50 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను ఒకే కుటుంబానికి రిజిస్ట్రేషన్ చేసిచ్చారని ఆయన చేసిన ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాల్సిందిగా డీఐజీ జిల్లా రిజిస్ట్రారును ఆదేశించారు. ఈ విషయాన్ని సూర్య పత్రిక డాక్యుమెంట్ నెంబర్లతో సహా వెలుగులోకి తేవడంతో ఆ వార్త ఈ నోటా ఆ నోటా పడి బాధితుల్లో చాలామందికి చేరింది. ఈ నేపథ్యంలో దొంగ డాక్యుమెంట్లపై బాధితుల్లోనూ, రెవెన్యూ కార్యాలయాల్లోనూ విస్తృఎతమైన చర్చ జరుగుతోంది.

# అమరావతిలో గాబరా పుట్టిస్తున్న గంజాయి



● విద్యార్థులు, యువతే టార్గెట్ ● అమరావతిలో విస్తరించేందుకు గంజాయి వ్యాపారులు అడుగులు ● పోలీసులకు సవాల్‌గా మారిన తీరు ● చిత్తవుతున్న యువత భవిత ● ఉత్తరాంధ్ర నుంచి దక్షిణాంధ్రకు గంజాయి స్మగ్లర్లు

అమరావతి బ్యూరో, మేజర్ న్యూస్ : మన్యంలో గంజాయి గుప్పు మన్న గంజాయి వాసన అమరావతిని కూడా తాకింది. దీంతో. స్మగ్లర్ల పంట పండుతోంది. గత వైకాపా ప్రభుత్వం వల్ల ఒకప్పుడు మన్యం ప్రాంతాలకే పరిమితమైన ఈ గంజాయినీ గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు కొంతమంది వైకాపా నేతలు రుచి చూపించారు. దీంతో గంజాయి అమ్మ కాలు, వాడకాలు, అమరావతి ప్రాంతంలోని, విజయవాడ గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి వంటి ప్రాంతాలకు కూడా పాకి ఇక్కడ పోలీసులకు కూడా గంజాయి వ్యాపారులు సవాల్ విసురుతున్నారు. ప్రాచీన పోడు పద్ధతిలో వ్యవసాయం సాగే కొండ కోనల్లో... ఆధునిక పద్ధతుల్లో గంజాయి పండుతోంది. ఆంధ్రా- ఒడిసా బోర్డర్ అనగానే గుర్తుకొచ్చేది మావోయిస్టు ఉద్యమం. ఆ తర్వాత ఉద్యానవనాలను తలపించే గంజాయి సాగు. మావోయిస్టులను గాలిస్తూనో, గంజాయి స్మగ్లర్లను వేటాడుతూనో పోలీసులు తరచూ మన్యంలోకి వస్తుంటారు. ఆదివారం అలా స్మగ్లర్లను వెతుకుతూ వచ్చిన నల్లగొండ పోలీసులను గిరిజనులు అడ్డుకోవడం..ఈ క్రమంలో పేలిన తుపాకులు... మన్యంలోని గంజాయి రాజ్ని మరోసారి తెరపైకి తెచ్చాయి. అటు బయటి రాష్ట్రాల నుంచి స్మగ్లర్ల తాకిడి, ఇటు మావోయిస్టుల కదలికలతో ఏజెన్సీలో గంజాయి సాగు రానురాను..

విశాఖ ప్రాంతంలోని మన్యంలో వైకాపా, పాలన వుణ్యమా అంటూ వుట్టిన గంజాయి గత ఐదేళ్ల పాలన లో అమరావతి రాజధాని ప్రాంతం తో పాటు, రాష్ట్రంలోని పలు ముఖ్య నగరాలకు కూడా విస్తరించి పూర్తిగా కలుస్తాం చేసింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం గంజాయి పై ఉక్కు పాదం మోవుతోంది. ఈ గంజాయి. వల్ల.స్మగ్లర్ల పంట పండుతోంది. ప్రాచీన పోడు పద్ధతిలో వ్యవసాయం సాగే కొండ కోనల్లో... ఆధునిక పద్ధతుల్లో గంజాయి పండుతోంది. గంజాయి సాగు చేస్తున్న భూముల్లో స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలను వినియోగిస్తున్నారు. గంజాయి సాగుకు నీరు ప్రధానం. అందువల్ల వాగులు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే ఉత్తరాంధ్ర జిల్లాల్లో.సాగు. చేస్తున్నారు. రబీ సీజన్లో గంజాయి సాగుకు పంట భూముల మాదిరిగానే దుక్కి దున్నుతారు. చివరి దుక్కిలో పశువుల గుత్తం, సేంద్రియ ఎరువులు వేస్తారు. మొక్క దశలో క్రిమిసంహారక మందులను పిచికారీ చేస్తున్నారు. ఎకరా విస్తీర్ణంలో 500 పాదులు తీస్తారు. ఒక్కో పాదులో 15 నుంచి 20 విత్తనాలు నాటతారు. వారంరోజుల్లో విత్తనం మొలకెత్తి, నెలరోజుల్లో మొక్క దశకు చే రుకుంటుంది. విత్తనం వేసినప్పటి నుంచి పంట చేతికి వచ్చేంత వరకు...అంటే సుమారు ఐదు నెలలపాటు గంజాయి మొక్కలను చాలా జాగ్రత్తగా కాపాడుకుంటారు. చీడపీడలు ఆశించినట్టు గుర్తిస్తే, వెంటనే ఆయా ఆకులను, వురుగులను తొలగిస్తారు. వురుగుల నివారణకు మందులను పిచికారీ చేస్తారు. మొక్కలు బలంగా, ఏపుగా పెరిగేందుకు ఎరువులను వినియోగిస్తున్నారు. విత్తిన ఐదు నెలలకు పంట చేతికి వస్తుంది. ఏవోబీ ప్రాంతం మావోయిస్టుల కదలికలకే కాకుండా గంజాయి సాగుకూ ప్రసిద్ధిచెందింది. అధికారులు ఏవోబీని గంజాయి రాజధానిగా పిలుస్తుంటారు. ఒడిశాను ఆనుకుని ఉన్న విశాఖ జిల్లా ముంచంగిపుట్టు, పెదబయలు, జి.మాడుగుల, చింతపల్లి, జీకే వీధి మండలాల్లో అధికంగా.. కొయ్యూరు, అనంతగిరి మండలాల్లో అక్కడక్కడా గంజాయి సాగు చేస్తున్నారు. ఇది రాష్ట్రంలోని నలుమూల ప్రాంతాలకు సరఫరా అవుతోందని పోలీస్ అధికారులు భావిస్తున్నారు.

దీంతోపాటు ఒడిశాను ఆనుకుని ఉన్న మారుమూల గ్రామాల్లోనే జరుగుతోంది. ఇవి మావోయిస్టు ప్రభావిత గ్రామాలు కావడం, పోలీసులు వచ్చే అవకాశం చాలా తక్కువ ఉండడం సాగుదారులకు కలిసొచ్చే అంశం.


**ఇటు స్మగ్లర్లు..** తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు చెందిన గంజాయి స్మగ్లర్లు, ఏజెన్సీలో గంజాయి సాగు చేసే రైతులకు పెట్టుబడి పెడుతున్నారు. పంట పండిన గతంలో వైకాపా హయాంలో కొంతమంది ఆ పార్టీ నాయకుల అండదండలతో రాజధాని ప్రాంతంలో కూడా తరలించి విక్రయించినట్లు తెలుస్తోంది. స్వల్ప పెట్టుబడితో విపరీతమైన లాభాలు వస్తుండడంతో గిరిజనులు కూడా ఈ పంట సాగుపై ఆసక్తి చూవుతున్నారు. సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్ల ఖర్చును వ్యాపారులే పెట్టుబడిగా పెట్టి, గంజాయి పంట చేతికి వచ్చిన తరువాత నిర్ణీత ధరకు తమకే విక్రయించేలా ఒప్పందం చేసుకుంటున్నారు. కాగా, దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా...అది కచ్చితంగా విశాఖ ఏజెన్సీ నుంచే రవాణా అయినట్టు వార్తలు వస్తుంటాయి. ఇక్కడి నుంచే విదేశాలకు కూడా తరలిపోతోంది. మారుమూల ప్రాంతాల్లో గిరిజనులతో సాగు చేయిస్తున్న స్మగ్లర్లు.. రవాణాకు పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ, అటవీ శాఖల్లో కొందరు సిబ్బందిని అప్పట్లో వినియోగించుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి

**వేల ఎకరాలు.. వేల కోట్ల వ్యాపారం..** ఏజెన్సీలో ముంచంగివుట్టు, పెదబయలు, జి.మాడుగుల, పాడేరు, హుకుంపేట, చింతపల్లి మండలాల్లో అదే ఒక ప్రాంతాల్లో పండిన గంజాయి ని ఈ ప్రాంతానికి కొంతమంది అక్రమార్కులు వక్రమార్గంలో సరఫరా చేసి దండిగా కాసులు దండుకుంటున్నారు. ఇక్కడ పండే గంజాయినీ అధిక ధరకు విక్రయిస్తున్నారు.

**భారీ నెట్వర్క్ నడువుతున్న స్మగ్లర్లు..** విశాఖ ఏజెన్సీలో గంజాయి సాగుకు ఇతర రాష్ట్రాలకు చెందిన స్మగ్లర్లే పూర్తి అండదండలు అందిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లోని అన్ని జిల్లా కేంద్రాల తో పాటు ఇతర ప్రాంతాలకు కూడా గంజాయిని సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. గంజాయి సాగు, రవాణా విషయంలో స్మగ్లర్లకు భారీ నెట్వర్క్ ఉంది. గంజాయి సాగు చేసే రైతులకు విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, అడ్వాన్సులు కూడా ఇచ్చి గంజాయి సాగు చేపిస్తున్నారు.

సాగు, కోత, ప్యాకింగ్తోపాటు ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతంలో విశాఖ, నర్సీపట్నం, అనకాపల్లి, చోడవరం, కొత్తకోట, ఎలమంచిలి, తుని, తదితర ప్రాంతాల్లో గమ్య స్థానాలకు చేర్చే బాధ్యత తీసుకుంటారు. ఇలా చేర్చిన గంజాయిని కొన్నిసార్లు వెంటనే రాష్ట్రం, దేశంలోని ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తుంటారు. లేకపోతే స్థానికంగా ట్రాన్సిట్ బ్రోకర్లను నియమించుకుని, వారి వద్ద నిల్వ ఉంచి, అదను చూసుకుని ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తుంటారు. ఏవోబీ నుంచి ఏటా సుమారు కోటి కిలోల గంజాయి ఇతర ప్రాంతాలకు రవాణా అవుతుండగా, పట్టుకుంటున్నది అందులో ఐదు శాతం కూడా ఉండదని అధికారులే అంగీకరిస్తున్నారు.

**ఏడాది పొడవునా రవాణా..** గత ప్రభుత్వ హయాంలో ఏజెన్సీ నుంచి ఏడాది పొడవునా గంజాయి రవాణా అవుతుంది. గిరిజనులు పండించిన పంటను స్మగ్లర్లు కొనుగోలు చేసి, సాగుదారుల ఇళ్లలో లేదా రహస్య ప్రదేశాల్లో నిల్వ చేస్తారు. మార్గమధ్యంలో



జరిగే తనిఖీలను దృఎష్టిలో పెట్టుకుని ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతాలకు వివిధ మార్గాల ద్వారా తరలిస్తారు. అక్కడి నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు రవాణా చేస్తుంటారు. ఎప్పటికప్పుడు పద్ధతులను మార్చుతూ సరుకును గమ్యం చేరుస్తున్నారు. పోలీసులు లారీని క్షుణ్ణంగా తనిఖీ చేస్తే తప్ప పట్టుబడే అవకాశం లేదు. తూర్పుగోదావరి జిల్లా చింతూరు సీలేరు వైపు నుంచి తెలంగాణకు కూడా గంజాయి ఖమ్మం, భద్రాచలం ప్రాంతాలకు సరఫరా అవుతున్నట్లు తెలుస్తోంది..

**యువత, విద్యార్థులు, పేదలే కీలకం..** గంజాయి స్మగ్లర్లు ఏజెన్సీతోపాటు మైదాన ప్రాంత నిరుద్యోగ యువకులు, కళాశాలల విద్యార్థులను, నిరుపేద కుటుంబాలకు చెందినవారిని గంజాయి రవాణాలో పావులుగా వాడుకుంటున్నారు. రెండు కిలోల నుంచి ఐదు కిలోల వరకు ప్యాకింగ్ చేసి, బ్యాక్ప్యాక్ బ్యాగుల్లో గమ్యస్థానానికి చేర్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏజెన్సీలో నిర్ణీత ప్రదేశం నుంచి మైదాన ప్రాంతంలో గమ్యస్థానానికి గంజాయి చేరవేసినందుకు కిలోకు రూ.1,000 వరకు ఇస్తున్నారు. ఆదాయం బాగుండటంతో నిరుద్యోగ యువత... స్మగ్లర్లకు సహకరిస్తోంది. పోలీసు, ఎక్సైజ్ శాఖలు పట్టుకున్న గంజాయి కేసుల్లో నూటికి 90 శాతం మంది వీరే ఉంటున్నారు. సరుకు ఎంత అనేదేకాకుండా.. ఇందుకు వాడే వాహనాన్ని బట్టీ చెల్లింపులు ఉంటున్నాయి. ఏజెన్సీ నుంచి అనకాపల్లి లేదా నర్సీపట్నం ప్రాంతానికి కారు, జీపులో రవాణా చేస్తే రూ.లక్ష వరకు, బైక్పై 20 కిలోల గంజాయిని మైదాన ప్రాంతానికి తరలిస్తే రూ.25 వేలు చెల్లిస్తారు. ప్రయాణికుల ముసుగులో మహిళలు, వృఎద్ధులు, విద్యార్థులను గంజాయి రవాణాకు వినియోగించుకుంటున్నారు.

**ఇలా కట్టడి చేయొచ్చు..** ఇతర రాష్ట్రాల నుంచి ఏజెన్సీకి వచ్చి స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలి. గంజాయి సాగుదారులకు, స్మగ్లర్లకు నడుమ మధ్యవర్తులుగా ఉన్న ముఠాలను అరికట్టాలి. గంజాయి సాగుకు అలవాటుపడిన గిరిజన రైతులు ప్రత్యామ్నాయ పంట వేసేలా ప్రభుత్వ శాఖలు కృఎషిచేయాలి. నిరుద్యోగ యువతను గంజాయి రవాణాకు దూరం చేయాలి. పట్టాభూముల్లో గంజాయి సాగు చేస్తున్న వారి పట్టాలు రద్దు చేయాలి. మరింత లోతుగా దర్యాప్తు జరిపి, తెరవెనుక పెద్దలను గుర్తించి శిక్షలు పడేలా చేయాలి. ఎర్రచందనం తరహాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేయాలి. పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా, సమన్వయంతో కనీసం మూడేళ్లపాటు దాడులు నిర్వహిస్తేనే ఫలితం ఉంటుందని ఎక్సైజ్ శాఖ అధికారి ఒకరు అభిప్రాయపడ్డారు. ఎకరా విస్తీర్ణంలో సుమారు 500 కిలోల గంజాయి దిగుబడి వస్తుంది. స్మగ్లర్లు ఇళ్ల వద్దకే వచ్చి కిలో రూ.రెండు వేల చొప్పున కొంటారు. అంటే ఎకరానికి ఏకంగా రూ.పది లక్షల ఆదాయం! ఇందుకు గిరిజన రైతు చేసే ఖర్చు రూ.లక్ష లోపే! ఏజెన్సీలో ఏ పంటకూ ఇలా పదింతల ఆదాయం రాదు. మన్యంలో రాజహంస, కళాపత్రి, శీలవతి రకాలను సాగు చేస్తున్నారు. శీలవతి రకానికి ఎక్కువ డిమాండ్. ఏవోబీ పరిధిలోని గూడెంకొత్తవీధి, చింతపల్లి, జి.మాడుగుల, ముంచంగివుట్టు, పెదబయలు మండలాలు మావోయిస్టు ఖిల్లాలు. ఇక్కడే గంజాయి సాగు అధికం. గతంలో గోనె సంచుల్లో తరలించేవారు. కొంతకాలం నుంచి లారీలో రహస్య అరలు ఏర్పాటుచేసి.. చిన్నచిన్న ప్యాకెట్లను వాటిలో అమర్చి రవాణా చేస్తున్నారు. ఓ మినీవ్యాన్లో ప్లైఉడ్ షీట్లను కత్తిరించి, మధ్యలో గంజాయి ప్యాకెట్లను ఉంచి. తరలిస్తున్నారు.

**యువకులు, విద్యార్థులే టార్గెట్..** విద్యార్థులు యుక్త వయసులో విద్యాబుద్ధులు నేర్చుకుని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకింది. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ చోరీలకు పాల్పడుతూ, ఇతరుల పై దాడులు చేస్తూ ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తుంన్నాయి. గత ఐదేళ్ల వైకాపాలలో ఆంధ్రప్రదేశ్లో గంజాయి విచ్చలవిడిగా పండించటం, అమ్మకాలు చేపట్టడం జరిగిందని ఇలాంటి అతిశయోక్తి లేదు. విశాఖ, శ్రీకాకుళం, ఉభయగోదావరి జిల్లా నుంచి విస్తారంగా వస్తున్న ఈ గంజాయి అమరావతి ప్రాంతంలో ఎక్కువగా విస్తరిస్తోంది. ఈ గంజాయి ఎంతో మంది యువత జీవితాలు నాశనం చేస్తోంది. గంజాయి మాఫియా ఇంటర్, డిగ్రీ విద్యార్థులే లక్ష్యంగా కొన్ని గ్రామాలను, గ్రామ శివారులో ఉన్నగుట్టలను, అడ్డంగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విజయవాడ, గుంటూరు ప్రజా ప్రాంతాల్లో యువకులే మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. కొందరు యువకులు మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్ లోని తంబాకును దులిపేసి దాని స్థానంలో గంజాయిని నింపుకొని దమ్ము లాగిస్తూ హుక్క తరహాలో యువకులకు అలవాటు చేసింది.

**అప్రమత్తంగా ఉండాల్సింది తల్లిదండ్రుల:** యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. కాలేజీలకు వెళ్తున్నారా లేదా, ఎవరితో తిరుగుతున్నారు, ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృఎష్టి సారించాలి. లేదంటే పిల్లల భవిష్యత్తు పాడైపోతుందని వైద్యులు పేర్కొంటున్నారు. పిల్లల ప్రవర్తనలో ఏమాత్రం తేడా కనిపించినా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని సూచిస్తున్నారు.

**భవిష్యత్తు చిత్తు చిత్తు..** పెరిగిన మద్యం ధరలను బట్టి వేల రూపాయల ఖర్చు అవసరం లేదు. ముందస్తుగానే ఏర్పాట్లు చేసి పెట్టాల్సిన గత్యంతరం లేదు. కావాల్సిందల్లా రెండు బీడీ ముక్కులు .. లేదా సిగరెట్ .. కొంత గంజాయి ఆకు. అతి తక్కువ ఖర్చుతో మనస్సును ఊహల లోకాల్లోకి విహరింప జేసే గంజాయి వ్యసనం చాప కింద నీరులా పాకుతోంది. గంజాయితో పాటు డ్రగ్స్ వ్యాపారం చేసే వారంతా 30 ఏళ్ళ లోపు యువకులే కావడంతో దీనికి వెనుక అసలు సూత్రధారులు ఎవరు అనేది తెలియాల్సి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

## వయినాడ్ విధ్వంసానికి

# క్లౌడ్ బరస్ట్

- ఊహించని ప్రళయానికి వందలాది మంది బలి
- ఇది ప్రకృతి ప్రకోపమా? మానవ తప్పిదమా?



**ఆకాశం బద్దలయ్యిందా..? రాజకీయ సభల్లో తరచు మన నేతలు ఈ మాటలు వాడటం అప్పుడప్పుడూ వింటూనే ఉంటాం. కానీ నిజంగా ఆకాశం బద్దలైతే ఎలా ఉంటుందో తెలుసా..? అచ్చంగా కేరళలోని వయినాడ్ జరిగినట్టే ఉంటుంది. ముఖ్యంగా పర్వత ప్రాంతాల్లో పడితే దాని తీవ్రత.. ఆపై దాని వల్ల జరిగే ఉపద్రవం ఎంత ఉంటుందో ఎవ్వరికీ ఊహించడానికి కూడా సాధ్యం కావడం లేదు. నాలుగు రోజులుగా వయినాడ్ పరిసర ప్రాంతాల్లో అడుగడుగునా కనిపిస్తున్న ఘోరమైన దృశ్యాలే అందుకు నిదర్శనం...**



భారతదేశం ఇటీవల కాలంలో ప్రకృతి వైపరిత్యాలతో అతలాకు తలమవుతోంది. భారీ వర్షాలు, వరదలు, కొండ చరియలు విరిగిపడి వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కొల్పోతున్నారు. వందల సంఖ్యలో గల్లంతు అవుతున్నారు. అయితే వరుసగా సంభవిస్తున్న విపత్తులకు కారణం వాత వరణంలో మార్పులు, మనుషులు చేసే ప్రకృతి విధ్వంసంగానే తెలుస్తుం డగా.. క్లౌడ్ బస్టర్ వల్ల కూడా ఈ ప్రమాదాలు జరుగుతున్నాయనే వాదనలు లేకపోలేదు. ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో జనజీవనం ఉండే లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌లో క్లౌడ్ బస్టర్ కారణంగానే మేఘాలు పేలడం, రహాదారులపై కొండచరియలు విరిగిపడటంతో వందల సంఖ్య లో ప్రాణాలు కొల్పోయినట్లు వాదనలున్నాయి. మరోవైపు తాజాగా కేరళ లోని వయనాడ్‌లో భీకర ప్రళయానికి క్లౌడ్ బస్టర్ కారణమా? ఇంతకు క్లౌడ్ బస్టర్ అంటే ఏమిటి? అది ఏ ప్రాంతాల్లో, ఎప్పుడు సంభవిస్తుంది. ఇప్పుడు తాజాగా ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోనూ ఇదే పరి స్థితి. వాతావరణ పరిశోధకులు దీన్ని క్లౌడ్ బరస్ట్ అంటున్నారు. మొన్న టికి మొన్న వయినాడ్‌లో, నిన్న ఢిల్లీలో.. ఆ తర్వాత హిమాలయ పర్వతా నువుల్లో ఉన్న రాష్ట్రాల్లో ఒక్కసారిగా కురుస్తున్న కుంభవృష్టి ధాటికి.. ఊళ్లకు ఊళ్లే నాశనమైపోతున్నాయి. ఆస్తి నష్టం గురించి చెప్పే సాహసం కూడా ఎవ్వరూ చెయ్యలేని పరిస్థితి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండబట్టీ కనీసం ప్రాణ నష్టాన్ని వీలైనంత తగ్గించే ప్రయత్నాల్లో ఉంటున్నాయి ప్రభుత్వాలు. ఎక్కడ క్లౌడ్ బరస్ట్ ఏర్పడతా యో ముందుగానే వాతావరణ శాఖ హెచ్చరిస్తూ ఉండటం అటువంటి ప్రాంతాల్లో గంట గంటకు వెదర్ అప్ డేట్స్ అందిస్తూ అటు అధికారుల్ని, స్థానికుల్ని హెచ్చరిస్తూ ఉండటంతో తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుం టున్నారు.వాతావరణ శాఖ నిర్వచనం ప్రకారం, ఒక చిన్న ప్రాంతంలో అంటే ఒకటి నుండి పది కిలోమీటర్ల లోపు ప్రాంతంలో ఒక గంటలో 10 సెం.మీ లేదా అంతకంటే ఎక్కువ వర్షం కురిస్తే దాన్ని మేఘాల విస్ఫోటనం లేదా క్లౌడ్ బరస్ట్ అంటారు. ఒక్కోసారి ఒకే ప్రాంతంలో ఒకటి కన్నా ఎక్కువసార్లు క్లౌడ్ బరస్ట్ సంభవించవచ్చు. అలాంటి పరిస్థితుల్లో తీవ్ర నష్టం వాటిల్లుతుంది. 2013లో ఉత్తరాఖండ్‌లో జరిగినట్లుగా భారీ ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. అయితే, కుంభవృష్టి కురిసిన ప్రతిసారీ క్లౌడ్ బరస్ట్ అని చెప్పలేం.

### కరోనాతో తప్పిన ప్రమాదం

మన దేశంలో ఇప్పటి వరకూ ఎన్నిసార్లు క్లౌడ్ బరస్ట్ సంభవించిందనే కచ్చితమైన సమాచారం లేదు. అంతే కాదు క్లౌడ్ బరస్ట్‌లను వెంటనే గుర్తించడం కష్టంతో కూడిన పని. కానీ పర్వత ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ ఎక్కువగా సంభవిస్తుంది. దీనికి అక్కడి ఎత్తైన ప్రదేశం, నేల వాలు లాంటి భౌగోళిక పరిస్థితులే కారణం. 2013లో కేదార్‌నాథ్ ప్రాంతంలో వచ్చిన వరదలకు క్లౌడ్ బరస్ట్ కారణం. ఆ సమయంలో అక్కడ భారీ స్థాయిలో మేఘాలు ఏర్పడగా.. వాటి సాంద్రత కూడా అంతే వేగంగా పెరిగిపోయింది. దీని వల్లే క్లౌడ్ బరస్ట్ సంభవించి ఉంటుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. సాపేక్ష ఆర్ద్రత, మేఘాలు అప్పటికే గరిష్ట స్థాయికి చేరడం, అత్యల్ప ఉష్ణోగ్రతలు, గాలులు మెల్లగా వీయడం లాంటి పరిస్థితులు క్లౌడ్ బరస్ట్‌కు దారి తీశాయి. గత ఏడాది దాదాపు ఇదే సమయంలో అమర్నాథ్ ప్రాంతంలో క్లౌడ్ బరస్ట్ సంభవించింది. లక్కీగా కరోనా కారణంగా అప్పుడు అమర్నాథ్ యాత్రను రద్దు చేయడంతో ప్రమాదం తప్పింది.



### ఎలా సంభవిస్తుందంటే..?

పర్వత ప్రాంతాలు మిగతా ప్రాంతాల కంటే ఎత్తులో ఉంటాయి. ఇలాంటి ప్రదేశాలకు నీటిని మోసుకుపోయిన మేఘాలు.. సంతృప్త స్థాయికి చేరడం వల్ల వర్షించడానికి సిద్ధంగా ఉంటాయి. కానీ అక్కడి వేడి వాతావరణ పరిస్థితుల వల్ల వర్షించడం మేఘాలకు సాధ్యం కాదు. వర్షపు చినుకులు కిందకు పడే బదులు.. వేడి వాతావరణం వల్ల పైకి కదులుతాయి. దీంతో కొత్త వర్షపు బిందువులు ఏర్పడటంతోపాటు.. అప్పటికే ఉన్న వర్షపు చుక్కల పరిమాణం పెరుగుతుంది. కొంత సమయం తర్వాత వర్షపు బిందువులను మోయలేని స్థితికి మేఘాలు చేరుకుంటాయి. దీంతో ఒక్కసారిగా వర్షాన్ని కురిపిస్తాయి.

### భూమి మీదున్న నీళ్లు ఆవిరై..

ఈ మధ్య దేశంలోని చాలా ప్రాంతాలను భారీ వర్షాలు, వరదలు ముం చెత్తుతున్నాయి. లేటెస్ట్‌గా వయనాడ్ ప్రళయం అయితే వందలమంది ప్రాణాలను బలితీసు కుంది. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ లోనవా వేలాదిమందిని సేఫ్‌గా కాపాడాల్సి వచ్చింది. అయితే ఈ ప్రాంతాల్లో ఉన్నట్లుండి వర్షాలు పడటా నికి క్లౌడ్ బరస్టే కారణమని అంటున్నారు వెదర్ ఎక్స్‌పర్ట్స్. భూమి మీదు న్న నీళ్లు ఆవిరై ఆకాశంలో నదిలాగా ఓ లేయర్ ఏర్పడి. ఒక్కసారిగా వర్షం రూపంలో కుంభవృష్టి వర్షానికి దారి తీస్తున్నాయని చెప్తున్నారు సైంటిస్టులు. గ్లోబల్ వార్మింగ్. అంటే భూమి వేడెక్కడం. రానురాను భూతాపం పెరిగి.. తేమశాతం పడిపోతోంది. భూమి మీదన్న నీళ్లు ఆవిరై ఆకాశంలో పాయలు ఏర్పడుతున్నట్లు కొన్ని అధ్యయనాల్లో తేలింది. వీటినే ఆకాశ నదులు లేక ఫ్లయింగ్ రివర్స్ అంటున్నారు. సముద్రాల్లోని నీరు వేడెక్కి పెద్దమొత్తంలో ఆవిరిగా మారి, ఆకాశంలో కంటికి కనిపించకుండా పాయలుగా ఫామ్ అవుతున్నాయి. ఆకాశంలోని దిగువ భాగంలో ఈ నీరు పట్టీగా ఏర్పడి.. వేడి ప్రాంతం నుంచి చల్లని వాతా వరణం వైపు కదులుతూ అక్కడక్కడ ఒక్కసారిగా వర్షంగా లేదా మంచుగా కురుస్తుంది. అది కాస్త భారీ వరదలకు, మంచుచరియలు విరి గిపడి విధ్వంసానికి కారణమవుతుంది.

### క్లౌడ్ బరస్ట్ నిర్వచనం...

దాదావు 20 నుంచి 30 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గంట వ్యవధిలో 100 మిల్లీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైతే దాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఇలా ఒకేసారి కుండకు చిల్లుపడినట్లు వర్షం పడటం వల్ల వరదలు సంభవిస్తాయి. ఒకే చోట భారీ స్థాయిలో పడే వర్షాలు మన దేశంలో ఎక్కువగా హిమాలయ పర్వత ప్రాంతాల్లోనే చోటు చేసుకుంటాయి. ఇటీవల జూలై 8న జమ్మూ కశ్మీర్‌లో ఇలాంటి పరిస్థితే తలెత్తడంతో.. అమర్‌నాథ్ యాత్రకు వెళ్లిన వారిలో 16 మంది చనిపోగా 20 మందికిపైగా గాయపడ్డారు. కానీ వాస్తవానికి అది క్లౌడ్ బరస్ట్ కాదు. ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న వానలతో జనజీవనం స్తంభించింది. కొండచరియలు విరిగిపడటంతో.. కేదార్ నాథ్ వెళ్లే భక్తులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. సహాయక చర్యలు చేపట్టిన ఆర్మీ.. హెలికాప్టర్‌లో ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. జమ్ముకశ్మీర్ లోనూ భారీ వర్షాలతో రోడ్లు తెగిపోయాయి. గండేర్ బల్ జిల్లాలో వరదలతో శ్రీనగర్, లేహ్ మధ్య ప్రయాణాలు నిలిచిపోయాయి. దీంతో మణిగం దగ్గర కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. మరో రెండు రోజుల భారీ వర్షాలు ఉండటంతో.. ప్రజలను అప్రమత్తం చేశారు అధికారులు. దేశంలో రుతుపవనాలు చురుగ్గా కదులుతన్నాయంది వాతావరణ శాఖ. దీంతో మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్, గుజరాత్, గోవా, మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు రెడ్ అలర్ జారీ చేసింది ఐఎండీ.

### 100 మిల్లీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైతే..

ఈ మేరకు 20 నుంచి 30 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గంట వ్యవధిలో 100 మిల్లీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైతే దాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. పర్వత ప్రాంతాలు మిగతా ప్రాంతాల కంటే ఎత్తులో ఉంటాయి. ఇలాంటి ప్రదేశాలకు నీటిని మోసుకుపోయిన మేఘాలు.. సంతృప్త స్థాయికి చేరడం వల్ల వర్షించడానికి సిద్ధంగా ఉంటాయి. కానీ అక్కడి వేడి వాతావరణ పరిస్థితుల వల్ల వర్షించడం మేఘాలకు సాధ్యం కాదు. వర్షపు చినుకులు కిందకు పడే బదులు.. వేడి వాతావరణం వల్ల పైకి కదులుతాయి. దీంతో కొత్త వర్షపు బిందువులు ఏర్పడటంతోపాటు.. అప్పటికే ఉన్న వర్షపు చుక్కల పరిమాణం పెరుగుతుంది. కొంత సమయం తర్వాత వర్షపు బిందువులను మోయలేని స్థితికి మేఘాలు చేరుకుంటాయి. దీంతో ఒక్కసారిగా వర్షాన్ని కురిపిస్తాయి.



## వేడెక్కుతోన్న సముద్రాలు.. వెంటాడుతోన్న ముప్పు...



ప్రకృతి ప్రకోపం ఏ రూపంలో ముంచుకొస్తుందో తెలియడం లేదు. ఏ ప్రాంతాన్ని ఎప్పుడు ఏ వాతావరణ ముప్పు చుట్టుముడుతుందో అంతుచిక్కడం లేదు. ప్రళయం సృష్టించే విధ్వంసం మాత్రం అంతులేని నష్టాన్ని మిగులుస్తుంది. అనుకోకుండా మబ్బులు కమ్మేసి.. ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసి..ఎత్తున ఉన్న ప్రదేశాలను కూడా నీళ్లు ముంచెత్తున్నాయి. అనుకోకుండా ఆకాశగంగ భూమి మీదకు వచ్చి.. పల్లె, పట్టణం అని తేడా లేకుండా అన్నింటిని తుడిచేస్తుంది. గంటల వ్యవధిలోనే కుండపోత వర్షం పడితే దాన్ని క్లౌడ్ బరస్ట్ అంటున్నారు. అసలు క్లౌడ్ బరస్టు రీజన్ ఏంటనే దానిపై ఎన్నో చర్చలు ఉన్నాయి. మేఘాలు పగిలిపోయినట్లు ఉన్నట్లుండి.. ఒక్కసారిగా ఏడాదిలో కురిసే వర్షమంతా గంటల్లోనే కురవడానికి ఫ్లయింగ్ రివర్లే కారణమంటున్నారు సైంటిస్టులు. ఆకాశంలో ఎగిరే నదులు ఉన్నాయని.. వాటి వల్లే క్లౌడ్ బరస్ట్ జరుగుతందని చెబుతున్నారు. ఆకాశంలో నదులు ఏంటి.. వాటి వల్ల కుంభవృష్టి వర్షాలు ఏంటన్నదానిపై ఎన్నో అధ్యయనాలు జరిగాయి. ఆ పరిశోధనల్లో ఊహకందని విషయాలు వెలుగులోకి వచ్చాయి. భారతదేశంలో 574 ఆకాశ నదులు భారత్లో హిందూ మహాసముద్రం వేడెక్కి.. ఆకాశంలో ఫ్లయింగ్ రివర్లు ఏర్పడి జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య వచ్చే రుతుపవనాల ప్రభావాన్ని పెంచుతున్నాయని అంటున్నారు వాతావరణ నిపుణులు. 2023 నేచర్ జర్నల్ ప్రకారం 1951- 2020 మధ్య భారతదేశంలో మొత్తం 574 ఆకాశ నదులు ఏర్పడ్డాయి. గత రెండు దశాబ్దాల్లో ఏర్పడిన అత్యంత భారీ ఫ్లయింగ్ రివర్లు 80 శాతం వరదలకు కారణమయ్యాయి. 1985- 2020 మధ్య రుతుపవనాల సమయంలో భారత్‌లో వచ్చిన 10 అత్యంత భారీ వరదలకు ఇలాంటి 7 ఫ్లయింగ్ రివర్స్‌కు సంబంధం ఉన్నట్లు స్టడీస్‌లో తేలింది. ఈ మధ్యకాలంలో అయితే..హిందూ మహాసముద్రం నుంచి నీరు ఆవిరిగా మారి.. ఫ్లయింగ్ రివర్లుగా ఏర్పడటం భారీగా పెరిగిపోయింది.





## నేడు భారత్ - లంక మూడో వన్డే

### టీమిండియా తప్పక గెలవాల్సిన మ్యాచ్

కొలంబో: ప్రస్తుతం భారత జట్టు శ్రీలంక పర్యటనలో ఉంది. ఈ టూర్ టీమ్ఇండియాకు ప్రత్యేకమని చెప్పాలి. గౌతమ్ గంభీర్ ఈ పర్యటనతోనే కోచ్గా తన ప్రయాణాన్ని మొదలుపెట్టాడు. జట్టు ఎంపికలో కొంతమంది యువ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి గంభీర్ తన మార్క్ చూపించాడు. అయితే, వన్డేలకు మాత్రం స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను అందుబాటులో ఉండాలని కోరాడు. గంభీర్ విజ్ఞప్తి మేరకు వారిద్దరూ వన్డే సిరీస్ ఆడుతున్నారు. అయితే, లంకతో వన్డే సిరీస్లో రోహిత్, కోహ్లీ ఆడాల్సిన అవసరం లేదని భారత మాజీ ఫాస్ట్బౌలర్ ఆశిశ్ నెహ్రా అభిప్రాయపడ్డాడు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడానికి ఇదే మంచి అవకాశమని పేర్కొన్నాడు. శ్రీలంకతో రెండో వన్డేలో భారత్ ఓటమిపాలైన అనంతరం నెహ్రా మాట్లాడాడు. కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా ఇతర ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వడానికి శ్రీలంకతో వన్డే సిరీస్ రూపంలో మంచి ఛాన్స్ దొరికింది. గంభీర్ కొత్త కోచ్ అని నాకు తెలుసు. అతను అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో కొంత సమయం గడపాలని కోరుకున్నాడు. కానీ, కోహ్లీ, రోహిత్ శర్మ గురించి గంభీర్కు తెలియంది ఏముంది? అతడేమీ విదేశీ కోచ్ కాదు కదా. కొత్త ఆటగాళ్లను ప్రయత్నించడానికి అతడికిది మంచి అవకాశం. స్వదేశంలో సిరీస్లు ప్రారంభమైనప్పుడు రోహిత్, కోహ్లీ ఆడొచ్చు. గంభీర్ అనుసరిస్తున్న ప్రస్తుత విధానం తప్పని అనడం లేదు. సిరీస్లో ఇది కూడా ఒక వ్యూహం అయి ఉండొచ్చు అని ఆశిశ్ నెహ్రా పేర్కొన్నాడు.
శ్రీలంకతో మొదటి వన్డే టై కాగా.. రెండో వన్డేలో భారత్ ఓటమిపాలైంది. బుధవారం (ఆగస్టు 7న) మూడో వన్డే జరగనుంది. మూడు వన్డేల సిరీస్ను 1-1తో సమం చేయాలంటే టీమ్ఇండియా మూడో వన్డేలో తప్పక గెలవాలి

# ఫైనల్‌కు దూసుకెళ్లిన నీరజ్ చోప్రా



● రెండో స్థానంలో గ్రెనెడాకు చెందిన పీటర్స్ అండర్సన్
● మూడో స్థానంలో పాకిస్థాన్‌కు నదీమ్ అర్షద్
● 8న రాత్రి 11:55 గంటలకు ఫైనల్ పోటీ

## 89.34 మీటర్ల దూరం విసిరిన నీరజ్

పారిస్: ఒలంపిక్స్ 2024లో భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా క్వాలిఫికేషన్లో అద్భుత ప్రదర్శన చేసి ఫైనల్స్ లోకి ప్రవేశించాడు. గ్రూప్ బిలో ఉన్న నీరజ్ 89.34 మీటర్ల దూరం విసరడంతో ఫైనల్ లోకి ప్రవేశించాడు. ఈ ఈవెంట్లో 84 మీటర్ల మార్కు నేరుగా ఫైనల్ కు అర్హత సాధించేలా సెట్ చేయబడింది. కాగా, భారత్ పారిస్ ఒలింపిక్స్లో జావెలిన్ త్రో క్వాలిఫికేషన్లో నీరజ్ చోప్రా అదరగొట్టి ఫైనల్కు దూసుకెళ్లాడు. టోక్యో ఒలంపిక్స్లో స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించిన నీరజ్ చోప్రా పారిస్ ఒలింపిక్స్లోనూ శుభారంభం చేశాడు. మంగళవారం జరిగిన క్వాలిఫికేషన్ (గ్రూప్ బి)లో తొలి ప్రయత్నంలోనే జావెలిన్ను 89.34 మీటర్ల దూరం విసిరి ఫైనల్ బెర్త్ను ఖరారు చేసుకున్నాడు. ఈ గ్రూప్లో నీరజ్దే అగ్రస్థానం. చోప్రాతోపాటు తొలి ప్రయత్నంలోనే గ్రెనెడాకు చెందిన పీటర్స్ అండర్సన్ (88.63 మీ) రెండో స్థానంలో, పాకిస్థాన్కు నదీమ్ అర్షద్ (86.59 మీ) మూడో స్థానంలో నిలిచి ఫైనల్కు క్వాలిఫై అయ్యారు. బ్రెజిల్ అథ్లెట్ డా సిల్వా లూయిజ్ మారిసియో మూడో ప్రయత్నంలో 85.91 మీటర్లు విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. మల్డోవాకు చెందిన ఆండ్రియన్ మూడో ప్రయత్నంలో (84.13 మీ) ఫైనల్కు నేరుగా అర్హత సాధించాడు. ఫైనల్కు నేరుగా అర్హత సాధించాలంటే జావెలిన్ను 84 మీటర్ల దూరం విసరాలి.
ఆగస్టు 8న రాత్రి 11:55 గంటలకు ఫైనల్ పోటీలు జరగనున్నాయి. భారత్కు చెందిన మరో జావెలిన్ త్రోయర్ కిశోర్ జెనా ఫైనల్కు చేరుకోలేకపోయాడు. గ్రూప్ ఎలో అతడు అత్యుత్తమంగా తొలి ప్రయత్నంలో 80.73 మీటర్ల ప్రదర్శన చేశాడు. రెండో ప్రయత్నంలో ఫౌల్ చేశాడు. మూడో ప్రయత్నంలో జావెలిన్ను 80.21 మీటర్లు విసిరాడు.

## నిరాశపర్చిన కిశోర్ జెనా..



పారిస్ః ఒలంపిక్స్లో భారత మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్ క్వార్టర్స్కు చేరింది. 50 కేజీల ప్రిక్వార్టర్స్లో 3-2తో డిఫెండింగ్ ఛాంపియన్ సుసాకి (జపాన్)పై గెలుపొందింది. ఆరంభంలో వెనుకబడిన ఫొగాట్ అనంతరం పుంజుకుని అద్భుతమైన విజయాన్ని అందుకుంది. అథ్లెటిక్స్ పురుషుల జావెలిన్ త్రో క్వాలిఫికేషన్లో కిశోర్ జెనా అత్యుత్తమంగా తొలి ప్రయత్నంలో 80.73 మీటర్ల ప్రదర్శన చేశాడు. రెండో ప్రయత్నంలో ఫౌల్ చేశాడు. మూడో ప్రయత్నంలో జావెలిన్ను 80.21 మీటర్లు విసిరాడు.
అతడు ఫైనల్కు అర్హత సాధించాలంటే ఇతరుల ఫలితాలపై ఆధారపడి ఉంది. ఫైనల్కు నేరుగా అర్హత సాధించాలంటే 84 మీటర్ల దూరం జావెలిన్ను విసరాలి. టేబుల్ టెన్నిస్లో పురుషుల టీమ్ నిరాశ పర్చింది. ప్రిక్వార్టర్స్లో 0-3 తేడాతో చైనా చేతిలో ఓడింది. తొలుత డబుల్స్లో హర్మీత్ దేశాయ్, మానవ్ థక్కర్ జోడీ 0-3 (2-11, 3-11, 7-11) లాంగ్, వాంగ్ చుకిన్ చేతిలో ఓడింది. సింగిల్స్ తొలి మ్యాచ్లో శరత్ కమల్పై 1-3 (11-9, 7-11, 7-11)తో జెండాంగ్ విజయం సాధించాడు. కీలకమైన సింగిల్స్ రెండో మ్యాచ్లో మానవ్ థక్కర్ 0-3 (9-11, 6-11, 9-11) వాంగ్ చుకిన్ చేతిలో పోరాడి ఓడాడు.

## భారత ఫ్లాగ్ బేరర్‌గా మను బాకర్

### ఒలంపిక్స్‌లో మనుకు అరుదైన గౌరవం



పారిస్: ఒలింపిక్స్ డబుల్ కాంస్య పతక విజేత షూటర్ మను భాకర్ ఒలింపిక్ క్రీడల ముగింపు కార్యక్రమంలో భారత ఫ్లాగ్ బేరర్గా ఎంపికైంది. ముగింపు వేడుక ఆగస్టు 11న ఫ్రాన్స్ రాజధానిలో జరగనుంది. మను ఒకే ఒలింపిక్స్లో రెండు కాంస్య పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. స్వాతంత్ర్యం తర్వాత ఒలింపిక్స్లో భారతీయ క్రీడాకారుడు రెండు పతకాలు సాధించడం ఇదే తొలిసారి.
రెండు పతకాలు సాధించిన మను..
హర్యానాకు చెందిన 22 ఏళ్ల మను మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్లో కాంస్య పతకాన్ని సాధించి భారత్ పతక ఖాతా తెరిచింది. ఆ తర్వాత ఆమె 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్ టీమ్ ఈవెంట్లో సరబ్జిత్ సింగ్తో కలిసి రెండవ కాంస్య పతకాన్ని సాధించింది. ఆ తర్వాత జరిగిన మహిళల 25 మీటర్ల పిస్టల్ పోటీల్లోనూ మను పతకం సాధించే అవకాశం వచ్చింది. కానీ, తృుటిలో పతకాన్ని కోల్పోవడంతో పోటీని నాలుగో స్థానంలో ముగించింది.
ఒలంపిక్స్ అసోసియేషన్ ఏం చెప్పింది?
ఫ్లాగ్ బేరర్గా మను భాకర్ ఎంపిక గురించి తెలియజేస్తూ, ముగింపు వేడుకలో పిస్టల్ షూటర్ మను భాకర్ భారతదేశానికి ఫ్లాగ్ బేరర్గా ఉండనుందని ఐఓయే ప్రెసిడెంట్ డాక్టర్ పీటీ ఉష, హెడ్ టీమ్ రిప్రజెంటేటివ్ గగన్ నారంగ్ ప్రకటించారు. అలాగే, పురుషులను త్వరలోనే ఎంపిక చేస్తామని ఆమె తెలిపారు.

## టీమిండియాలో కీలక మార్పులు

● శివమ్ దూబే స్థానంలో రియాన్ పరాగ్‌కు ఛాన్స్
● సీరీస్‌లో శ్రీలంక 1 - 0 తో ముందంజ
● సీరీస్‌ను డ్రాగా ముగించడంపై టీమిండియా ఫోకస్



కొలంబో : టీమిండియా, శ్రీలంక క్రికెట్ జట్ల మధ్య మూడవ, చివరి వన్డే ఆగస్టు 7న కొలంబోలో జరగనుంది. ఇకపోతే రెండో వన్డేలో టీమిండియా పై శ్రీలంక 32 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆతిథ్య జట్టుకు సిరీస్ గెలిచే గొప్ప అవకాశం వచ్చింది. మరోవైపు రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు సిరీస్ను డ్రాగా ముగించాలని భావిస్తోంది. ఇప్పటి వరకు ఇరు దేశాల మధ్య జరిగిన పోరులో భారత జట్టుదే పైచేయి. ఇప్పటి వరకు ఇరు జట్లు మొత్తం 170 వన్డేల్లో తలపడగా.. అందులో భారత్ 99 మ్యాచ్లు, శ్రీలంక 58 మ్యాచ్లు గెలిచాయి. కాగా 2 మ్యాచ్లు టై కాగా, 11 మ్యాచ్లు ఎటువంటి ఫలితాన్ని పొందలేదు. శ్రీలంక గడ్డపై భారత్ 5 సిరీస్లు గెలుచుకోగా, 2 సిరీస్ లను ఓడిపోయింది. ఇకపోతే ప్రస్తుత సిరీస్లో తొలి రెండు వన్డేల్లో కెప్టెన్ రోహిత్ శర్మ మినహించి మిగితా భారత బ్యాట్స్మెన్లు నిరాశపరిచారు. రెండో వన్డేలో లక్ష్యాన్ని ఛేదించిన భారత జట్టు కేవలం 208 పరుగులకే కుప్పకూలింది. ఇకపోతే చివరి వన్డేలో శివమ్ దూబే స్థానంలో రియాన్ పరాగ్కు అవకాశం లభించకపోదు. ఇక ప్రాబబుల్ జట్టులో రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్ష్దీప్ సింగ్ లు ఉండే అవకాశం కనిపిస్తోంది. ఇకపోతే శ్రీలంక బౌలర్లు ఇప్పటి వరకు అద్భుతాలు చేశారు. రెండో వన్డేలో శ్రీలంక స్పిన్నర్లు ఏకంగా 9 వికెట్లు తీశారు. కొలంబో స్పిన్కు అనుకూలమైన పిచ్పై జెఫ్రీ వాండర్ మరోసారి భారత బ్యాట్స్మెన్కు సమస్యలు సృష్టించాలనుకుంటున్నాడు. రెండో వన్డేలో వాండర్సే 6 వికెట్లు పడగొట్టి అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఈ నేపథ్యంలో మరోసారి ఇబ్బందులు సృష్టించాలనుకుంటున్నాడు. భారత కెప్టెన్ రోహిత్ 2 వన్డేల్లో 61.00 సగటుతో మొత్తం 122 పరుగులు చేశాడు. రెండు ఇన్నింగ్స్లోనూ అర్ధ సెంచరీలు సాధించాడు. ఇక శ్రీలంకలో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్మెన్ వెలలాగే మంచి ప్రదర్శన చేశాడు. అతను 2 ఇన్నింగ్స్లో 106.00 స్ట్రైక్ రేట్తో 106 పరుగులు చేశాడు. ఆగస్టు 7న ప్రేమదాస ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో శ్రీలంక, భారత్ మధ్య మూడో వన్డే మ్యాచ్ జరగనుంది.



## లక్ష్యసేన్ ఓటమిపై డైలాగ్ వార్

### పదుకొణె విమర్శలు.. అశ్విని పొన్నప్ప కౌంటర్



ఢిల్లీ: ఆటగాళ్లు ఓటమిపాలైనప్పుడు ఆ బాధ్యత కోచ్లు తీసుకోరా? ప్రముఖ షట్లర్ అశ్విని పొన్నప్ప ప్రశ్నించింది. లక్ష్యసేన్ ఓటమిపై ప్రకాశ్ పదుకొణె చేసిన విమర్శలకు ఆమె ఈ విధంగా బదులిచ్చింది. ఒలంపిక్స్ బ్యాడ్మింటన్ విభాగంలో ఈసారి భారత్కు తీవ్ర నిరాశ ఎదురైంది. పారిస్లో ఒక్క పతకమూ సాధించకుండానే భారత క్రీడాకారులు వెనుదిరిగారు. చివరి వరకు పోరాడిన స్టార్ షట్లర్ లక్ష్య సేన్ కీలక పోరులో తడబడి పతకాన్ని చేజార్చుకున్నాడు. ఈ క్రమంలోనే అతడి ప్రదర్శనపై లక్ష్య మెంటార్, బ్యాడ్మింటన్ దిగ్గజ ఆటగాడు ప్రకాశ్ పదుకొణె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆటగాళ్లు మరింత బాధ్యతగా వ్యవహరించాలని అన్నాడు. దీనికి మరో స్టార్ షట్లర్ అశ్విని పొన్నప్ప ఘాటుగా బదులిచ్చారు.
సోమవారం జరిగిన పారిస్ ఒలింపిక్స్ పురుషుల సింగిల్స్ కాంస్య పతక పోరులో మలేసియా ఆటగాడు లీ జియా చేతిలో లక్ష్య సేన్ 21-13, 16-21, 11-21తో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్పై ప్రకాశ్ పదుకొణె స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశాడు. కేవలం ఒక్క ఆటగాడి విజయంతో మనం సంతృప్తి చెందలేం. అందరిపైనా దృష్టి పెట్టాల్సిందే. మీకు ఏం కావాలో అడుగుతున్నప్పుడు.. దానికి తగిన జవాబుదారీతనం కూడా ఉండాలి. ఆటగాళ్లు మరింత బాధ్యత తీసుకోవడం నేర్చుకోవాలి అని మీడియాతో అన్నాడు. దీనిపై తాజాగా అశ్విని పొన్నప్ప ఇన్స్టా వేదికగా స్పందించింది. ఈ వ్యాఖ్యలు బాధ కలిగించాయి. ఒక ఆటగాడు గెలిస్తే ఆ క్రెడిట్ తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ పరిగెడుతారు. అదే ఓడిపోతే అప్పుడు కేవలం అది ఆటగాళ్ల తప్పిదం మాత్రమేనా? సన్నద్ధత లేకపోవడం, ఆటగాళ్లను సరిగా సిద్ధం చేయనందుకు కోచ్లు ఎందుకు బాధ్యత తీసుకోరు? గెలిచినప్పుడు ముందు క్రెడిట్ తీసుకునేది వాళ్లే కదా..! అలా ఓడినప్పుడు కూడా బాధ్యత ఎందుకు తీసుకోరు?గెలుపులో జట్టు కృషి ఎంత కీలకమో.. ఓటమి వెనుక సమష్టి బాధ్యత కూడా అంతే ముఖ్యం. కేవలం ఆటగాళ్లపై నిందలేసి వారిని శిక్షించడం సరి కాదు అని పొన్నప్ప రాసుకొచ్చింది.



పారిస్: ఒలంపిక్స్లో భారత మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అదరగొడుతోంది. మహిళల 50 కేజీల ఫ్రీస్టైల్ విభాగం క్వార్టర్స్లో 7-5 తేడాతో లివచ్ ఒక్సానా (ఉక్రెయిన్)పై విజయం సాధించి ఒలింపిక్స్లో తొలిసారి సెమీస్కు దూసుకెళ్లింది.


## సెమీస్‌కు చేరిన వినేశ్ ఫొగాట్

● 50 కేజీల ఫ్రీస్టైల్ లో అదరగొట్టిన వినేశ్
● 7-5 తేడాతో లివచ్ ఒక్సానా (ఉక్రెయిన్)పై గెలుపు
● ఆఖరి 5 సెకన్లలో 3పాయింట్లు సాధించి అద్భుతమైన విజయం

క్వార్టర్స్లో ఆరంభంలో వినేశ్ 4-0తో ఆధిపత్యం ప్రదర్శించింది. ఈ దశలో ప్రత్యర్థి కూడా గట్టి పోటీ ఇచ్చి పాయింట్లు రాబట్టడంతో స్కోరు 5-4గా మారింది. చివర్లో వినేశ్ పుంజుకుని విజయం సాధించింది.
అంతకుముందు డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్కు చెందిన సుసాకీకి వినేశ్ షాక్ ఇచ్చింది. నాలుగుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన ఆమెను ప్రిక్వార్టర్స్లో 3-2 తేడాతో ఓడించింది. తొలుత 0-2తో వెనుకబడిన భారత రెజ్లర్ చివర్లో గొప్పగా పుంజుకుంది. ఆఖరి ఐదు సెకన్లలో మూడు పాయింట్లు సాధించి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. వినేశ్.. సెమీస్లో గెలిస్తే భారత్కు మరో పతకం ఖాయమవుతుంది. ఇవాళ రాత్ర జరిగే 10: 15 గంటలకు జరిగే సెమీ ఫైనల్లో యుస్నీలిస్ లోపెజ్ (క్యూబా)తో తలపడుతుంది. 2016 రియో ఒలింపిక్స్లో మోకాలికి తీవ్ర గాయమవడంతో వినేశ్ అర్ధంతరంగా నిష్క్రమించాల్సి వచ్చింది. టోక్యోలో ఆశలు రేపినా క్వార్టర్స్లోనే వెనుదిరిగింది. ఇప్పుడు పతకం గెలవడానికి ఆమెకు మంచి అవకాశం దొరికింది.

## వీల్ చైర్‌లో వినోద్ కాంబ్లీ

● ఆదుకోవాలని సచిన్‌కు ఫ్యాన్స్ రిక్వెస్ట్
● సోషల్ మీడియాలో కాంబ్లి వీడియో వైరల్



ముంబై: భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీకి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఈ వీడియోలో 52 ఏళ్ల కాంబ్లీ నడవలేని స్థితిలో కనిపించాడు. ఏదో పని మీద బయటికొచ్చిన అతడు ఓ షాప్ ముందు ఉన్న బైక్ని పట్టుకుని నిల్చున్నాడు. ఆ షాప్లోకి వెళ్లడానికి కాంబ్లీ ప్రయత్నించాడు. కానీ, అతడు సరిగ్గా నడవలేక ఇబ్బందిపడ్డాడు. దీనిని గమనించిన స్థానికులు అతడి చేతులు పట్టుకుని నెమ్మదిగా షాప్లో కూర్చోబెట్టారు. అయితే, ఈ వీడియో ఇప్పటిదా? పాతదా అనే దానిపై స్పష్టత లేదు. వినోద్ కాంబ్లీ కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఆర్థికంగానూ పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. బీసీసీఐ ఇచ్చే పింఛనుతోనే జీవితాన్ని నెట్టుకొస్తున్నట్లు కాంబ్లీ గతంలో పేర్కొన్నాడు. వినోద్ కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో అతడి అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత మాజీ క్రికెటర్ సచిన్ తెందూల్కర్.. తన మిత్రుడు అయిన కాంబ్లీకి సహాయం చేయాలని కోరుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.
సచిన్, కాంబ్లీ మంచి స్నేహితులు. 1988లో పాఠశాల స్థాయి క్రికెట్లో సచిన్-కాంబ్లీ జోడీ సృష్టించిన ప్రభంజనం ఇప్పటికీ యువ క్రికెటర్లకు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. హారిస్ షీల్డ్ సెమీఫైనల్ మ్యాచ్లో వీరిద్దరూ కలిసి 664 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. అందులో కాంబ్లి 349★, సచిన్ 326★ పరుగులు చేశారు. 1990ల్లో అంతర్జాతీయ క్రికెట్లోనూ కాంబ్లీ ఆరంభంలో ఓ వెలుగు వెలిగాడు. అయితే ఫామ్ కోల్పోయి, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక కెరీర్ను ముగించాల్సి వచ్చింది. మరోవైపు సచిన్ పలు రికార్డులను సృష్టించి మరీ ఉన్నత శిఖరాలకు చేరుకుని రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## దర్శకధీరుడు సినీ ప్రయాణానికి అద్దం పడుతున్న
# "మోడరన్ మాస్టర్స్"



శాంతినివాసం సీరియల్ నుంచి ఆస్కార్ గెలుపు వరకు దర్శకధీరుడు రాజమౌళి అద్భుత సినీ ప్రయాణం చేస్తున్నారు. ఆయన కెరీర్ లోని ముఖ్య ఘట్టాలకు అద్దం పట్టేలా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ మోడరన్ మాస్టర్స్ డాక్యుమెంటరీ రూపొందించింది. ఈ నెల 2వ తేదీ నుంచి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతున్న మోడరన్ మాస్టర్స్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తోంది. కెరీర్ ప్రారంభంలో ఒక ప్యాషనేట్ యంగ్ డైరెక్టర్ గా, ఆ తర్వాత లార్జర్ దేన్ లైఫ్ మూవీస్ తెరపైకి తీసుకొచ్చిన బిగ్ డైరెక్టర్ గా, ఆర్ఆర్ఆర్ తో ఆస్కార్ గెలిచి అంతర్జాతీయంగా ఫేమ్ తెచ్చుకున్న మోస్ట్ సెలబ్రేటెడ్ ఇండియన్ డైరెక్టర్ గా రాజమౌళి కెరీర్ లోని ప్రతి దశను అందంగా చూపించింది మోడరన్ మాస్టర్స్. అప్లాజ్ ఎంటర్ టైన్ మెంట్, ఫిల్మ్ కంపానియన్ ఈ సిరీస్ ను నిర్మించాయి. రాఘవ్ కన్నా దర్శకత్వం వహించారు. మోడరన్ మాస్టర్స్ లో సినిమా మేకింగ్ పట్ల ఎస్ఎస్ రాజమౌళి ప్రత్యేకత, అంకితభావం గురించి ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, రానా, బాలీవుడ్ డైరెక్టర్ కరణ్ జోహార్, హాలీవుడ్ ఫేమస్ ఫిల్మ్ మేకర్స్ రూసో బ్రదర్స్, జేమ్స్ కామెరూన్ చెబుతూ ప్రశంసలు అందజేశారు.

## అందరినీ అలరించే
# కమిటీకుర్రోళ్ళు



నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు యదు వంశీ దర్శకుడు. అంతా కొత్త వారితో చేస్తున్న ఈ చిత్రం ఇప్పటికీ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. ఆగస్ట్ 9న రిలీజ్ కాబోతున్న కమిటీ కుర్రోళ్ళు చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో వంశీ నందిపాటి విడుదల చేస్తున్నారు. ఇది వరకు రిలీజ్ చేసిన ట్రైలర్, టీజర్, సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా సోమవారం నాడు ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్, అడివి శేష్, వెంకీ అట్లూరి వంటి వారు గెస్ట్‌గా విచ్చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో.. వీడియో సందేశంలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. 'మా నిహారిక నిర్మించిన కమిటీ కుర్రోళ్లు ఆగస్ట్ 9న రాబోతోంది. ఆల్రెడీ నేను ఈ చిత్రాన్ని చూశాను. చాలా బాగుంది. మా నిహారిక మల్టీటాలెంట్. మంచి చిత్రాలు నిర్మిస్తూ తన అభిరుచిని చాటుకుంటోంది. మంచి కథ, కొత్త కాన్సెప్ట్ చిత్రాలను తెలుగు ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారు. ఈ చిత్రం గోదావరి చుట్టు పక్కల ప్రాంతాల్లో జరుగుతుంది. యదు వంశీ గారికి ఇది మొదటి చిత్రం. అందరూ కొత్త వాళ్లు నటించారు. మంచి విజువల్స్ ఉంటాయి.అనుదీప్ సంగీతం బాగుంది. ఈ చిత్రం ప్రేక్షకుల్ని అలరిస్తుంది. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది.. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

# ఆగష్టు 9న "పాగల్ వర్సెస్ కాదల్"

విజయ్ శంకర్, విషిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "పాగల్ వర్సెస్ కాదల్". ఈ చిత్రాన్ని శివత్రి ఫిలింస్ బ్యానర్ పై పడ్డాన మన్మథరావు నిర్మిస్తున్నారు. రాజేశ్ ముదునూరి దర్శకత్వం వహిస్తున్నారు. బ్రహ్మాజీ, షకలక శంకర్, ప్రశాంత్ కూచిబొట్ల, అనూహ్య సారిపల్లి ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కిన "పాగల్ వర్సెస్ కాదల్" సినిమా ఈ నెల 9న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్‌ను హైదరాబాద్ ఫిలించాంబర్‌లో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ శంకర్ మాట్లాడుతూ - మీడియా మిత్రులకు నమస్కారం. మా పాగల్ వర్సెస్ కాదల్ సినిమా ప్రెస్‌మీట్‌కు వచ్చినందుకు థ్యాంక్స్. ఈ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్‌గా మీ ముందుకు వస్తోంది. ఈ సినిమాలో నేను కార్తీక్ అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను. కార్తీక్ ఇన్నోసెంట్ అబ్బాయి. తన ప్రేయసి ప్రియతో ఇబ్బందులు పడుతుంటాడు. పాగల్ వర్సెస్ కాదల్ సినిమా ప్రేమలో ఉన్న ప్రతి లవర్ రిలేట్ చేసుకునేలా ఉంటుంది. ప్రియ పాత్రలో విషిక అద్భుతంగా నటించింది. ఈ నెల 9న థియేటర్స్‌లోకి వస్తున్న మా చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు. హీరోయిన్ విషిక మాట్లాడుతూ - అందరికీ నమస్కారం. పాగల్ వర్సెస్ కాదల్ సినిమాలో నేను ప్రియ అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను. బాయ్ ఫ్రెండ్ ను తను తన అనుమానంతో ఇబ్బందులు పెడుతుంటుంది.



# దేవర సెకండ్ సింగిల్

దేవర నుంచి సెకండ్ సింగిల్ చుట్టమల్లే అనే సాంగ్ ను నిన్న విడుదల చేసిన విషయం తెలిసిందే. రొమాంటిక్ గా హీరోయిన్ పాయింట్ ఆఫ్ వ్యూలో సాగే ఈ పాటకి ఓ వర్గం ఫ్యాన్స్ నుంచి అద్భుతమైన ఆదరణ లభిస్తోంది. చాలా కాలం తర్వాత ఓ మంచి విరహగీతాన్ని వింటున్నామని మరికొందరు సంగీత ప్రియులు అంటున్నారు. తెలుగులోనే ఇప్పటి వరకు ఈ సాంగ్‌ని కోటిమందికి పైగా వీక్షించారు. అయితే ఒక వర్గం దీనిని కాపీ క్యాట్ సాంగ్ అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేయడం మొదలెట్టారు. అనిరుద్ కూడా వేరొక సాంగ్ ట్యూన్స్ లేపేస్తున్నాడని కామెంట్స్ చేస్తున్నారు. దేవర పాటకి సంబందించిన ఒరిజినల్ ట్యూన్ శ్రీలంకకి చెందిన ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ నుంచి కాపీ చేశారని ట్రోల్ చేస్తున్నారు. 'మనికే మగే హీతే' అనే ఆ పాటను దేవర పాటకు జత చేసి అచ్చం ఒకే తరహాలో రెండు పాటల ట్యూన్స్ లిరిక్ స్టైల్ ఉన్నాయని అంటున్నారు. అయితే సాంగ్ ఎలా ఉన్న మెలోడియస్ గా ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యిందని ఎన్టీఆర్ అభిమానులు రియాక్ట్ అవుతున్నారు. ఈ ట్రోలింగ్ అనేది ప్రతి మ్యూజిక్ డైరెక్టర్ రెగ్యులర్‌గా ఫేస్ చేసేదే. ప్రతి హీరోకి అలాగే మ్యూజిక్ డైరెక్టర్స్ కి యాంటీ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ఉంటారు. వీరు పనిగట్టుకొని కేవలం సినిమా ఇమేజ్ ని దెబ్బతీయడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తారనే మాట సోషల్ మీడియాలో మరో వర్గం కౌంటర్ ఇస్తోంది.



# డబుల్ ఇస్మార్ట్ లో బోల్డ్ అండ్ స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్‌లో మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ సంజయ్‌దత్ పవర్ ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ గ్రాండ్ గా నిర్మించిన ఈ సినిమాలో రామ్ పోతినేనికి జోడీగా కావ్య థాపర్ నటించింది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ కావ్యథాపర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



**'డబుల్ ఇస్మార్ట్' ప్రాజెక్ట్స్ లోకి ఎలా వచ్చారు ?**

పూరి సర్, ఛార్మి గారిని కలసి ఆడిషన్స్ ఇచ్చాను. నా ఆడిషన్ వారికి నచ్చింది. అయితే సమయంలో ఓ చిన్న యాక్సిడెంట్ గా కారణంగా కాస్త వెయిట్ పెరిగాను. కొంచెం వెయిట్ తగ్గమని చెప్పారు. రెండు నెలలు హార్డ్ వర్క్ చేసి వెయిట్ తగ్గాను. పూరి గారు క్రియేట్ చేసిన క్యారెక్టర్ కి ఫిట్ అయ్యాను.

-ఇంత అద్భుతమైన కాంబినేషన్ వున్న సినిమాలో వర్క్ చేయడం చాలా లక్కీగా ఫీలౌతున్నాను. రామ్ గారు, సంజయ్ దత్ లాంటి బిగ్ స్టార్ కాస్ట్ వున్న సినిమాలో నేనూ పార్ట్ కావడం చాలా హ్యాపీగా వుంది. అలాగే పూరి గారు, మణిశర్మ గారి కాంబో చాలా ఫేమస్. అలాంటి కాంబో లో వర్క్ చేయడం చాలా థ్రిల్ ఇచ్చింది.

-నాకు పూరి జగన్నాథ్ గారి హీరోయిన్ అవ్వాలని వుండేది. ఇస్మార్ట్ శంకర్ కి ఆడిషన్ ఇచ్చాను కానీ కుదరలేదు. ఇప్పుడు డబుల్ ఫన్, ఎంటర్ టైన్మెంట్ వుండే ఈ సినిమాలో అవకాశం రావడం మరింత హ్యాపీగా వుంది. పూరి గారు గ్రేట్ డైరెక్టర్. ఆయన విజన్ చాలా అద్భుతంగా వుంటుంది. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుండబోతోంది ?**

-ఇందులో నా క్యారెక్టర్ చాలా బోల్డ్ అండ్ స్ట్రాంగ్ గా వుంటుంది. ఏదైనా సొంతగా నేర్చుకునే అమ్మాయి. తను చాలా స్మార్ట్, అదే సమయంలో తనలో ఇన్నోసెన్స్ కూడా వుంటుంది. ఇందులో నాకు ఫైట్ సీన్స్ కూడా వున్నాయి. ఒక యాక్టర్ గా ఎప్పటినుంచో ఇలాంటి క్యారెక్టర్ చేయాలని కొరుకున్నాను. ఈ సినిమాతో అలాంటి క్యారెక్టర్ రావడం ఆనందంగా వుంది. ఈ క్యారెక్టర్ చేస్తున్నపుడు చాలా ఎంజాయ్ చేశాను.

**రామ్ గారితో డ్యాన్స్ చేయడం ఎలా అనిపించింది ?**

-అదొక బెస్ట్ ఎక్స్ పీరియన్స్. సాంగ్ షూట్‌లో ఫస్ట్ డే మార్నింగ్ సిక్ అయ్యాను. చాలా ఎనర్జీ, పవర్ కావాల్సిన సాంగ్ అది. సిక్ అవ్వడంతో చాలా అప్సెట్ అయ్యాను. అయినా సెట్ లోకి వచ్చాను. అయితే ఛార్మి గారు నన్ను చూసి ఇమ్మిడియట్‌గా హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు. చాలా కేర్ తీసుకున్నారు. నా కారణంగా షూటింగ్ అప్సెట్ అవుతుందని చాలా బాధపడ్డాను. మూడు రోజుల తర్వాత డబుల్ ఎనర్జీతో డిస్ చార్జ్ అయ్యాను. నా బెస్ట్ డ్యాన్స్ ఇచ్చాను. టీం అంతా చాలా సపోర్ట్ చేశారు.

రామ్‌గారు చాలా పాషనేట్ యాక్టర్, చాలా హార్డ్ వర్క్ చేస్తారు. హైలీ ఎనర్జిటిక్‌గా వుంటారు. తను అమెజింగ్ పర్సన్. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. మా కెమిస్ట్రీ ది బెస్ట్ వచ్చింది.

**సంజయ్ దత్ గారితో మీకు కాంబినేషన్ సీన్స్ వున్నాయి ?**

వున్నాయి. ఆయనతో వర్క్ చేయడం మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌పీరియన్స్. ఆయన సినిమాలు చూస్తూ పెరిగాను. ఆయన లెజండరీ యాక్టర్. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం డ్రీమ్ కమ్ ట్రూ లా అనిపించింది.

**పూరి గారి నుంచి ఎలాంటి విషయాలు నేర్చుకున్నారు ?**

ఓర్పుగా వుండటంతో పాటు చాలా విషయాలు ఆయన నుంచి నేర్చుకున్నాను. ఆయన విజన్ చాలా క్లియర్‌గా వుంటుంది. సెట్‌లో చాలా కూల్‌గా వుంటారు. ఆయనలో మంచి ఫిలాసఫర్ కూడా వున్నారు. జీవితం పట్ల ఆయనకి వున్న క్లారిటీ అమెజింగ్.

**ఛార్మి గారితో కలసి వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

ఛార్మి మేడమ్ బాస్ లేడీ. నన్ను చాలా కేరింగ్ గా చూసుకున్నారు. తను పవర్ హౌస్. చాలా ఫ్రెండ్లీ గా వుంటారు. హ్యాట్సప్ టు ఛార్మి గారు.

**ఇస్మార్ట్ శంకర్ పెద్ద హిట్ అయ్యింది. డబుల్ ఇస్మార్ట్ ఎలా వుండబోతోంది ?**

-డబుల్ ఇస్మార్ట్ డబుల్ బ్లాక్ బస్టర్ వుంది. ఇస్మార్ట్ శంకర్ కి దీనికి కంపారిజన్ లేదు. కంప్లీట్ డిఫరెంట్ ఫిల్మ్. చాలా ఎంజాయ్ చేశాను. ఆగస్ట్ 15 కోసం ఎదురుచూస్తున్నాను.

# సిద్దు జొన్నలగడ్డ 'తెలుసు కదా' రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ టిల్లు స్క్వేర్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ తర్వాత తన నెక్స్ట్ ప్రాజెక్ట్ 'తెలుసు కదా'తో అలరించబోతున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీతో డైరెక్టర్‌గా డెబ్యు చేస్తున్నారు. నీరజ కోన, సిద్దు స్టార్‌డమ్‌ను దృష్టిలో ఉంచుకుని పర్ఫెక్ట్ స్క్రిప్ట్‌ను రెడీ చేశారు. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్ తో సినిమాలని నిర్మించే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న 'తెలుసు కదా' రెగ్యులర్ షూటింగ్ ఈరోజు ప్రారంభమైంది. ఇది 30 రోజుల పాటు సాగే క్రూషియల్ షెడ్యూల్. ఇందులో టాకీ సీన్స్, మ్యూజిక్ నెంబర్స్ షూట్ చేస్తున్నారు. రాశీ ఖన్నా మొదటి రోజు షూటింగ్‌లో సిద్ధూతో కలిసి జాయిన్ అయింది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి మరో హీరోయిన్‌గా నటిస్తుండగా, వైవా హర్ష ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు. సిద్ధూ జొన్నలగడ్డ తన పాత్ర కోసం స్టైలిష్ మేకోవర్ కావడం, ఇం టెన్స్ ప్రీ-ప్రొడక్షన్ మూవీ గ్రాండ్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌ను సూచిస్తుంది.





# శ్రీలీలకు ఇక కష్టమే?

గ్లామర్ ఫీల్డ్‌లో పోటీని తట్టుకొని నిలదొక్కుకోవడం మామూలు విషయం కాదు. వారానికో కొత్త కథానాయిక పరిచయమయ్యే సినీ ఇండస్ట్రీలో హీరోయిన్లుగా రాణించడం అందరికీ సాధ్యం కాదు. అందం అభినయంతో పాటుగా ఎంతో కొంత అదృష్టం కూడా తోడైతేనే అవకాశాలు అందుతాయి. ఇక్కడ సక్సెస్ ఒక్కటే మాట్లాడుతుంది కనుక, మంచి హిట్లు పడితేనే కొన్నాళ్లపాటు స్టార్‌గా వెలుగొందుతారు. వరుస ఫ్లాపులు పడితే మాత్రం ఆఫర్స్‌కు దూరమవుతారు. అందుకే స్క్రిప్ట్ ఎంపిక చేసుకునే విషయంలో ఆచితూచి అడుగులు వేయాల్సిన అవసరముంది. మరోసారి అదే ప్లాన్ హీరోయిన్ శ్రీలీలను తీసుకుంటే, 'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. ఫస్ట్ మూవీతోనే అందరి దృష్టిని ఆకర్షించింది.తన గ్లామర్‌తో డ్యాన్స్ లతో తెలుగు ఆడియన్స్ ను ఆకట్టుకుంది. ధమాకా హిట్టయిన తర్వాత స్టార్ ప్రొడక్షన్ హౌసెస్ నుంచి క్రేజీ ఆఫర్లు అమ్మడి తలుపుతట్టాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటించే ఛాన్సులు వచ్చాయి. దీంతో గతేడాది సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది జనవరి వరకూ నెలకో సినిమా చొప్పున ప్రేక్షకుల ముందుకు వచ్చింది శ్రీలీల. అయితే హిట్లు కంటే ఫ్లాప్స్ ఎక్కువ పడటంతో ఆమె చూట్టూ ఒక్కసారిగా నెగెటివిటీ వచ్చి చేరింది. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన 'స్కంద', 'ఆదికేశవ', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీమ్యాన్' లాంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాలు చవిచూశాయి. 'భగవంత్ కేసరి' క్రెడిట్ బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. మహేష్ బాబుతో చేసిన 'గుంటూరు కారం' మూవీ సైతం ఈ బ్యూటీకి ఏమాత్రం హెల్ప్ అవ్వ లేదు. దీంతో యంగ్ బ్యూటీకి టాలీవుడ్‌లో ఇక కష్టమే అనే కామెంట్లు వినిపించాయి. డ్యాన్స్, యాక్టింగ్ స్కిల్స్ ఉన్నప్పటికీ.. రెగ్యులర్ హీరో యిన్ పాత్రలే చేస్తుండటం, కొత్త తరహా రోల్స్ లో కనిపించకపోవడంతో ఎక్కువ కాలం ఇండస్ట్రీలో మనుగడ సాధించగలదా? అని నెటిజన్లు సోషల్ మీడియాలో సందేహాలు వ్యక్తం చేశారు.

# విశ్వక్ సేన్ 13వ చిత్ర ఎనౌన్స్‌మెంట్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తన 13వ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశారు. దసరాతో భారీ బ్లాక్‌బస్టర్ అందించిన ఎస్-ఎల్‌వి సినిమాస్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. బ్యానర్ నుంచి ప్రొడక్షన్ నెం. 8గా వస్తున్న



ఈ చిత్రం గ్రాండ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో హై బడ్జెట్‌తో రూపొందనుంది. నూతన దర్శకుడు శ్రీధర్ గంటా రచన, దర్శకత్వం వహిస్తున్న చవిశ్వక్‌సేన్13 విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే యూనిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామా. విశ్వక్ పవర్ ఫుల్ ఐపిఎస్ ఆఫీసర్ గా ప్రీ-లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫైర్ బ్యాక్ డ్రాప్ లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ సినిమాపై క్యురియాసిటీని క్రియేట్ చేసింది.

ఎవ్రీ యాక్షన్ ఫైర్స్ ఎ రియాక్షన్ అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. చవిశ్వక్‌సేన్13లో టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. తంగలాన్ ఫేమ్ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీని నిర్వహించనుండగా, కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చనున్నారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ గురించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

# "క" నుంచి రిలీజ్ కు రెడీ అవుతున్న ఫస్ట్ సింగిల్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ "క" సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ కు రెడీ అవుతోంది. త్వరలోనే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేయబోతున్నారు. సామ్ సీఎస్



బ్యూటిఫుల్ కంపోజిషన్ లో వస్తున్న "క" సాంగ్స్ మ్యూజిక్ లవర్స్ ను మెస్మరైజ్ చేయబోతున్నాయి. "క" సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో "క" సినిమాను రూపొందిస్తున్నారు. తెలుగు స్టేట్స్ లో "క" సినిమాను సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044